

శ్రద్ధాంజలి

మా తల్లిగారైన సామునూరి సుశీలమ్మ గారు
ది 17-12-2025 ఉ॥ 9గంటలకు స్వర్గస్తులైనారు
కావున ది 26-12-2025 గురువారం నుండి నిత్యకర్మ ప్రారంభం
ది 27-12-2025 11వ రోజు షొడశం
వృషోత్సర్గన, మాశికాలు,పాత్తర్లు, సపిండీకరణం
మాశికం ఆశీర్వచనం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం (మం॥)
కంద్రిక గ్రామం
మా స్వగృహమునందు జరుగును

కీ॥ శే॥ సామునూరి సుశీలమ్మ గారు
(స్వాతంత్ర్య సమరయోధురాలు)
మరణం : 17-12-2025

కుమారులు
సామునూరి సీతారామరాజు,
చలపతిరాజు- కృష్ణార్జునరావు



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 27, డిసెంబర్ 2025 16 పేజీలు





2వ పేజీలో...

# విస్తరించనున్న.. సంఘాల సేవలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత రైతులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అత్యుత్తమ సేవలను అందిస్తున్నాయి. సహకార సంఘాల్లో సభ్యత్వం తీసుకున్న రైతులకు ప్రభుత్వ పరంగా అందజేసే సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు, స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను పొందుతున్నారు. ఎరువులు, విత్తనాలను కూడా సహకార సంఘాల ద్వారా అందజేస్తున్నారు. రుణాలను తీసుకుంటున్న రైతులు వ్యవసాయపరంగా లబ్ధి పొందుతున్నారు. ఒక్కొక్క మండలంలో రెండు నుంచి మూడు వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. రైతాంగానికి అందుబాటులో ఉండటంతో విస్తృతమైన సేవలు అందిస్తున్నాయి.

ఈ సంఘాలు సత్ఫలితాలు సాధిస్తుండటంతో ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి సహకార సంఘాల సేవలను విస్తృతం చేసేందుకు గాను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పిఏసిఎస్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ మధ్యకాలంలో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో కొత్త పిఏసిఎస్ లకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించడంతో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. సంఘాల సేవలు మరింత విస్తృతం కానున్నాయి. 2013 తర్వాత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయలేదు. 2019లో అప్పటి ప్రభుత్వము కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రయత్నించినప్పటికీ అమలకు నోచుకోలేదు. ఇది ఇలా ఉండగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వము లేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరహాలో సహకార సంఘాలకు కూడా నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్, డైరెక్టర్లను నియమించేలా ప్రభుత్వము ఆలోచిస్తుంది. ఈ విషయంపై పూర్తిస్థాయి

**ప్రభుత్వ ఆమోదమే తరువాయి**

**పిఏసిఎస్ లకు త్రిసభ్య కమిటీలు**

**విధి విధానాలు రూపొందించేలా కసరత్తు**




2వ పేజీలో...

## సర్పంచ్.. మోజు తీరింది..

# అప్పులు మిగిలాయి

డబ్బులు పాయే..అప్పులు మిగిలే..

ఓవైపు ఓటమి బాధ..మరోవైపు అప్పుల భయం

గ్రామాలలో పోటీ పోటీ ఖర్చు

గెలుపు కోసం బయట అప్పులు..బంగారం తాకట్టు

బయట అప్పు తీర్చేది ఎప్పుడో అని తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు

ఏన్కూరు, ప్రభాతవార్త

ఎన్నికల మోజు తీరే..అప్పులు మిగిలే అంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎ న్నికలలో ఓటమి చెందిన ఆయాపార్టీల అభ్యర్థులు మనోవేదనకు గురవుతు న్నారు.గ్రామాలలో కొంత పలుకుబడి పేరున్న వ్యక్తులు..దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న నాయకులను ఆయాపార్టీల నేతలు బరిలోకి దింపారు.నిన్న మొ న్న వచ్చిన వాళ్లు ఎక్కడికో వెళ్లారు.నీకు వయస్సు అయిపోయింది..ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎదుగుతావు..నీకు ప్రజల్లో మంచి పేరు ఉంది అంటూ వారిని పొగిడి



2వ పేజీలో...

# భద్రగిరిషుడికి భక్తుల నీరాజనం

**- నిజరూపంలో దర్శనమిచ్చి దీవించిన రామయ్య**

**- స్వామివారి సేవలో తరించిన లయన్స్ క్లబ్**

**- నేడు బలరామావతారంలో స్వామివారి దర్శనం**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని ఏడవ అవతారమైన శ్రీరామావతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్స వమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు.

# విస్తరించనున్న సంఘాల సేవలు

**(మొదటి పేజీ తరువాయి..)**

స్పష్టత ఇవ్వకపోయినాప్పటికీ నామినేటెడ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము సమాలోచనలు చేస్తుంది. పిఎసిఎస్‌లకు త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరహాలో ఒక చైర్మన్, ఇరువురు సభ్యులతో నాన్ అఫీషియల్ పిఎసిఎస్ లో ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి విధి విధానాలను రూపొందించే పనిలో సహకార శాఖ అధికారులు ఉన్నారు. సహకార చట్టంలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఎన్నికయ్యే పిఏసిఎస్ ల స్థానంలోనే రాష్ట్రవ్యాప్తంగా నాన్ అఫీషియల్ పిఏసిఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. నూతన సంవత్సరములు అన్ని పీఏసీఎస్ లకు ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులతో కూడిన త్రిసభ్య కమిటీలను ఏర్పాటుచేసి వారిలో నుండి డిసిసిబి, డీసీఎంఎస్, టెస్కాబ్, కమిటీలకు కూడా పాలకుల ఎంపిక జరిగేలా కసరత్తు చేస్తున్నారు. కొత్తగా చట్టాల్లో మార్పులు చేయకుండానే సహకార శాఖ చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం ఈ ఎంపిక పూర్తిచేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2017 నుండే ఈ విధానము కొనసాగుతున్నందున తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోగానే ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న పిఎసిఎస్ లతోపాటు కొత్తగా ఏర్పాటు అయ్యే పిఎసిఎస్ లకు త్రిసభ్య కమిటీలు నూతన సంవత్సరంలో ఏర్పాటు చేయనున్నారు. 2019లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. 2024 ఫిబ్రవరిలో పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ఆరు నెలలకు ఒకసారి చొప్పున రెండు పర్యాయాలు సొసైటీల కాల పరిమితిని పెంచారు. ఈనెల 17న గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. 18న ఎన్నికల కోడ్ ముగిసింది. డిసెంబర్ 19న రాష్ట్రంలోని 908 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలతో పాటు తొమ్మిది డిసిసిబి, 9 డిసిఎంఎస్ ల సొసైటీలను రద్దు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గాల స్థానంలో పర్సన్ ఇన్చార్జి కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 20న పర్సన్ ఇన్చార్జిలను నియమించారు. పిఎసిఎస్లకు పర్సన్ ఇన్చార్జిగా సీఈఓ లను నియమించారు. పర్సన్ ఇన్చార్జులు అందరూ సంఘాలకు ఎన్నికలు జరిగేంత వరకు కొనసాగుతారని జీవో 597లో ప్రభుత్వము పేర్కొంది. నాన్ అఫీషియల్ పి ఎస్ సి ఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యోచన పై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున సహకార సంఘాలను కొనసాగిస్తారు. రైతులకు సంఘాల సేవలు అందుబాటులో ఉండడంతో పాటు విస్తృతపరచాల్సిన అవసరం ఉండడంతో ప్రభుత్వము తప్పనిసరిగా పాలకవర్గాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికలు నిర్వహించే విషయంలో ప్రభుత్వం అంత సుముఖంగా లేదు. త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసేందుకు నాన్ అఫీషియల్ పిఏసిఎస్ ల ఏర్పాటుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. విధివిధానాలు రూపొందించే పనిలో సహకార శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

# ఎస్పైని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్

పర్వతగిరి,డిసెంబర్ 26,ప్రభాతవార్త



మండలంలోని మోత్య తండా సర్పంచ్ నరేష్ స్థానిక ఎస్పై బి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ఎన్నుకోబడ్డ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా నరేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత నడుమ సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించినందుకు గాను స్థానిక సీఐ రాజగోపాల్ కు మరియు ఎస్సై ప్రవీణ్ పోలీసు సిబ్బందికి మోత్య తండా తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మాజీ సర్పంచ్ వార్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్..మోజు తీరింది..అప్పులు మిగిలాయి

**(మొదటి పేజీ తరువాయి..)**

పోటీకి ఉసిగొలిపారు.ఎలక్షన్లో గెలవాలంటే ప్రత్యర్థి కంటే ఎక్కువ ఖర్చు చేస్తేనే..గెలుపు సాధ్యమవుతుందని అనుచరులు అభ్యర్థులకు సలహాలు ఇవ్వడంతో తగ్గేదేలే అంటూ ఖర్చు చేశారు.కానీ ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇవ్వడంతో బరిలో నిలిచి ఓడిన వారు తలలు పట్టుకుంటున్నారు.నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అభ్యర్థులు చేసిన అప్పులు ఇప్పుడు వారి మెడకు చుట్టుకున్నాయి.

**అప్పుల ఊబిలో అభ్యర్థులు..**

గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే తాపత్రయంతో చాలా మంది బయట అప్పులు తీసుకురావడం..బంగారాన్ని తాకట్టు పెట్టారు.రూ లక్షల్లో అప్పులు తెచ్చి ఎన్నికలలో పోటీ పోటీగా ప్రచారం ఓటర్లకు డబ్బులు పంచారు.తీరా ఓటమి పాలు కావడంతో.. డబ్బులు పాయె..పదవి రాకపోయే అని తలలు పట్టుకుంటున్నారు.ఎన్నికలలో ఓటమిపాలైన సర్పంచ్ అభ్యర్థు లకు ఎన్నికల మోజు తమ దెబ్బతీసింది అని రూ.లక్షల రూపాయలు అప్పులు పాలు చేసిందని ఓటమిపాలైన అభ్యర్థులు లబోదిబోమంటున్నారు.తమ శక్తికి మించి ఎన్నికలలో మందు..విందు..నగదు పంపిణీకి పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన అభ్యర్థులు పరాజయం చెందడంతో ఆ కుటుంబాలకు ఎన్నికల అప్పులు మిగిలాయి.ఇప్పుడు బయటి తెచ్చిన అప్పులు..తాకట్టు పెట్టిన బంగారాన్ని ఎలా విడిపించాలని ఆందోళన చెందుతున్నారు.

**అన్ని గ్రామాలలోనూ ఇదే పరిస్థితి..**

జిల్లా వ్యాప్తంగా సగానికి పైగా గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది..సర్పంచ్.. వార్డు మెంబర్..బరిలో దిగేందుకు కొంతమంది భూమిని తాకట్టు పెట్టి రూ.లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చినట్లు సమాచారం.సర్పంచ్ అభ్యర్థి 10 లక్షల రూపాయలు వరకు ఖర్చు పెడితే..వార్డు సభ్యులు సుమారు మూడు లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.డబ్బులు పంచిన ఓటర్లు తమకు మద్దతు ఇవ్వక మరొకరిని ఆదరించడంతో ఓటమి పాలైన వారు ఆవేదన చెందుతున్నారు.

**చేతులు మారిన లక్షలు..**

జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీల బరిలో నిలిచిన అభ్యర్థులు రూ.లక్షలు చేతులు మారాయి.మద్యం కూడా ఏరులై పారింది.డబ్బంతా ఓటరు దగ్గరికి చేరినప్పటికీ ఓడిపోయిన వారికి మాత్రం అప్పులే మిగిలాయి కొద్దిగా ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలలో సుమారు 15 లక్షల రూపాయలు ఖర్చు చేయడం సర్పంచ్ ఎన్నికల వేడిని తెలియజేస్తుంది.అనుచరులు..ఆయా పార్టీల కార్యకర్తలు..నాయకులు ముందుకు తోయడంతో వారు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు.పోలింగుకు ముందు రోజు రాత్రి ప్రత్యర్థులకు మందు.. విందు పార్టీలు ఇచ్చారు.ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దు అన్న పట్టుదలతో వ్యూహాలు రచించారు.డిమాండ్ ఉన్న పంచాయతీలలో ఒక్కొక్క ఓటుకు వెయ్యి రూపాయల నుంచి..పదిహేను వందల రూపాయలు వరకు కూడా ఇచ్చారు.ఒక్కోచోట ఇద్దరు బరిలో ఉండటంతో పోటీ తీవ్రంగా మారి లెక్కకు మించిన ఖర్చులు చేశారు.పంచాయతీ ఎన్నికలలో బరిలో నిలిచి ఓడిపోయిన అభ్యర్థులు ఓవైపు ఓటమి బాధ..మరోవైపు అప్పుల బాధతో కుమిలి పోతున్నారు. ఆయా గ్రామాలలో అభ్యర్థులను అన్నా..నువ్వే గెలుస్తున్నావ్..ఖర్చుకు వెనకాడకు అంటూ అనుచరులు..గ్రామస్తులు తెలపడంతో అది నమ్మిన అభ్యర్థులు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్తోమతకు మించి బయట నుంచి లక్షల్లో అప్పులు చేశారు..తీరా ఎన్నికల ఫలితాలు బెడిసి కొట్టడంతో ఇప్పుడు అభ్యర్థులు పద్మవ్యూహంలో చిక్కుకున్న పరిస్థితి నెలకొంది.ఒక వైపు ఓటమి వెక్కిరిస్తుండగా.. మరోవైపు అప్పులు భయపెట్టిస్తున్నాయి.ఓటమిపాలైన అభ్యర్థులు తెచ్చిన అప్పులకు వడ్డీ ఎలా కట్టాలి..అసలు అప్పు తీర్చేది ఎన్నడో అని తలలు పట్టుకుంటున్నారు.అభ్యర్థులతో పాటు ఓటమి పాలైన కుటుంబాలను కూడా తీవ్ర వేదనకు గురి చేస్తుండటం గమనార్హం.రూ.లక్షల్లో అప్పులు చేసిన అభ్యర్థులు ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు.ప్రస్తుతం నాయకులను మించి ఓటర్లు తయారయ్యారనే చర్చ జోరుగా సాగుతుంది.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

శుక్రవారం రోజు సంఘ వెంకట్రాజ్యం గారి ఆధ్వర్యంలో హనంకొండ లో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు హన్మకొండ వారి స్వగృహంలో జరపడం జరిగింది ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు హాజరై బర్తడే కేకును కట్‌చేసారు ఈ జన్మదిన వేడుకల్లో ఐయన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, పిల్లి సాంబశివరావు డాక్టర్ మార్క విజయ్ ,తోట వెంకన్న , రేవూరి రణధీర్‌రెడ్డి బుచ్చిరెడ్డి ,పంజాల జ్ఞానేశ్వర్ ,దబ్బుట రమేష్, కీర్తి జయంత్, జంట దేవేందర్ రెడ్డి,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.



# భద్రగిరిషుడికి భక్తుల నీరాజనం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి



వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు.అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యంసమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు రామవతారం విశిష్టతను వివరించారు.లోకకంటకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం . వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని వేదపండితులు వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. కాగా స్వామి వారి అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి స్థానికులకు అవకాశం కల్పించగా శుక్రవారం రామావతార సేవలో లైన్స్ క్లబ్ భద్రాచలం కార్యవర్గ సభ్యులు పాల్గొని పులకరించిపోయారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డా.కమల రాజ్ శేఖర్ మాట్లాడుతూ.. ఇటువంటి సేవా భాగ్యం కలగడం మా పూర్వజన్మ సుకృతమని వెల్లడించారు.

**– నేడు బలరామావతారంలో స్వామివారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీమహావిష్ణువు అవతారాలలో 8వ అవతారమైన భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీహరికి శయనమైన శేషుని అంశతో జన్మించి, "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగులికా గ్రహాల బాధలు తొలగిపోతాయని వేద పండితుల ఉవాచ.

# సర్పంచ్..మోజు తీరింది..అప్పులు మిగిలాయి.

**డబ్బులు పాయే..అప్పులు మిగిలే..**

**ఓవైపు ఓటమి బాధ..మరోవైపు అప్పుల భయం.**

**గ్రామాలలో పోటీ పోటీ ఖర్చు..**

**గెలుపు కోసం బయట అప్పులు..బంగారం తాకట్టు.**

**బయట అప్పు తీర్చేది ఎప్పుడో అని తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు.**

*ఏన్కూరు,డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

ఎన్నికల మోజు తీరే..అప్పులు మిగిలే అంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎ న్నికలలో ఓటమి చెందిన ఆయాపార్టీల అభ్యర్థులు మనోవేదనకు గురవుతు న్నారు.గ్రామాలలో కొంత పలుకుబడి పేరున్న వ్యక్తులు..దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న నాయకులను ఆయాపార్టీల నేతలు బరిలోకి దింపారు.నిన్న మొ న్న వచ్చిన వాళ్లు ఎక్కడికో వెళ్లారు.నీకు వయస్సు అయిపోయింది..ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎదుగుతావు..నీకు ప్రజల్లో మంచి పేరు ఉంది అంటూ వారిని పొగిడి పోటీకి ఉసిగొలిపారు.ఎలక్షన్లో గెలవాలంటే ప్రత్యర్థి కంటే ఎక్కు వ ఖర్చు చేస్తేనే..గెలుపు సాధ్యమవుతుందని అనుచరులు అభ్యర్థులకు సల హాలు ఇవ్వడంతో తగ్గేదేలే అంటూ ఖర్చు చేశారు.కానీ ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇవ్వడంతో బరిలో నిలిచి ఓడిన వారు తలలు పట్టుకుంటున్నారు.నా మినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అభ్యర్థులు చేసిన అప్పులు ఇప్పుడు వారి మెడకు చుట్టుకున్నాయి.అప్పుల ఊబిలో అభ్యర్థులు.. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే తాపత్రయంతో చాలా మంది బయట అప్పులు తీసుకురావడం..బంగారాన్ని తాకట్టు పెట్టారు.రూ లక్షల్లో అప్పులు తెచ్చి ఎన్నికలలో పోటీ పోటీగా ప్రచారం ఓటర్లకు డబ్బులు పంచారు.తీరా ఓటమి పాలు కావడంతో..డబ్బులు పాయె..పదవి రాకపోయే అని తలలు పట్టుకుంటున్నారు.ఎన్నికలలో ఓటమిపాలైన సర్పంచ్ అభ్యర్థు లకు ఎన్నికల మోజు తమ దెబ్బతీసింది అని రూ.లక్షల రూపాయలు అప్పు లు పాలు చేసిందని ఓటమిపాలైన అభ్యర్థులు లబోదిబోమంటున్నారు.తమ శక్తికి మించి ఎన్నికలలో మందు..విందు..నగదు పంపిణీకి పెద్ద మొత్తంలో ఖ ర్చు చేసిన అభ్యర్థులు పరాజయం చెందడంతో ఆ కుటుంబాలకు ఎన్నికల అ ప్పులు మిగిలాయి.ఇప్పుడు బయటి తెచ్చిన అప్పులు..తాకట్టు పెట్టిన బంగారాన్ని ఎలా విడిపించాలని ఆందోళన చెందుతున్నారు. అన్ని గ్రామాలలోనూ ఇదే పరిస్థితి..జిల్లా వ్యాప్తంగా సగానికి పైగా గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది..సర్పంచ్.. వార్డు మెంబర్..బరిలో దిగేందుకు కొంతమంది భూమిని తాకట్టు పెట్టి రూ.ల క్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చినట్లు సమాచారం.సర్పంచ్ అభ్యర్థి 10 లక్షల రూపాయలు వరకు ఖర్చు పెడితే..వార్డు సభ్యులు సుమారు మూడు లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.డబ్బులు పంచిన ఓటర్లు తమకు మద్దతు ఇవ్వక మరొకరిని ఆదరించడంతో ఓటమి పాలైన వారు ఆవేదన చెందుతున్నారు. చేతులు మారిన లక్షలు..జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీల బరిలో నిలిచిన అభ్యర్థులు రూ.లక్షలు చేతులు మారాయి.మద్యం కూడా ఏరులై పారింది.డబ్బంతా ఓటరు దగ్గరికి చేరినప్పటికీ ఓడిపోయిన వారికి మాత్రం అప్పులే మిగిలాయి కొద్దిగా ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలలో సుమారు 15 లక్షల రూపాయలు ఖర్చు చేయడం సర్పంచ్ ఎన్నికల వేడిని తెలియజేస్తుంది.అనుచరులు..ఆయా పా ర్టీల కార్యకర్తలు..నాయకులు ముందుకు తోయడంతో వారు సర్పంచ్ ఎన్నిక ల బరిలో నిలిచారు.పోలింగుకు ముందు రోజు రాత్రి ప్రత్యర్థులకు మందు.. విందు పార్టీలు ఇచ్చారు.ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దు అన్న పట్టుదలతో వ్యూహా లు రచించారు.డిమాండ్ ఉన్న పంచాయతీలలో ఒక్కొక్క ఓటుకు వె య్యి రూపాయల నుంచి..పదిహేను వందలు రూపాయలు వరకు కూడా ఇ చ్చారు.ఒక్కోచోట ఇద్దరు బరిలో ఉండటంతో పోటీ తీవ్రంగా మారి లెక్కకు మించిన ఖర్చులు చేశారు.పంచాయతీ ఎన్నికలలో బరిలో నిలిచి ఓడిపోయి న అభ్యర్థులు ఓవైపు ఓటమి బాధ..మరోవైపు అప్పుల బాధతో కుమిలి పో తున్నారు. ఆయా గ్రామాలలో అభ్యర్థులను అన్నా..నువ్వే గెలుస్తున్నావ్..ఖ ర్చుకు వెనకాడకు అంటూ అనుచరులు..గ్రామస్తులు తెలపడంతో అది నమ్మి న అభ్యర్థులు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్తోమతకు మించి బయ ట నుంచి లక్షల్లో అప్పులు చేశారు..తీరా ఎన్నికల ఫలితాలు బెడిసి కొట్టడం తో ఇప్పుడు అభ్యర్థులు పద్మవ్యూహంలో చిక్కుకున్న పరిస్థితి నెలకొంది.ఒక వైపు ఓటమి వెక్కిరిస్తుండగా..మరోవైపు అప్పులు భయపెట్టిస్తున్నాయి.ఓట మిపాలైన అభ్యర్థులు తెచ్చిన అప్పులకు వడ్డీ ఎలా కట్టాలి..అసలు అప్పు తీ ర్చేది ఎన్నడో అని తలలు పట్టుకుంటున్నారు.అభ్యర్థులతో పాటు ఓటమి పా లైన కుటుంబాలను కూడా తీవ్ర వేదనకు గురి చేస్తుండటం గమనార్హం.రూ.ల క్షల్లో అప్పులు చేసిన అభ్యర్థులు ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు.ప్రస్తు తం నాయకులను మించి ఓటర్లు తయారయ్యారనే చర్చ జోరుగా సాగుతుం ది.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

*బూర్గంపహాడ్, డిసెంబర్ 27, ప్రభాత వార్త:*

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు .ఎస్సై మెడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయాన్నే సాగుతున్న ఈ దందాను గ్రామస్థులు బట్టబయలు చేశారు.నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో అక్రమంగా లారీకి ఇసుక లోడ్ చేస్తుండగా గమనించిన స్థానికులు,వెంటనే అప్రమత్తమై విలేకరులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన విలేకరులు ఆ లారీని వెంబడించి మొరంపల్లిబంజర ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద అడ్డుకున్నారు.పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు లారీని పట్టుకుని స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మేడాప్రసాద్ తెలిపారు.






## మాజీ సర్పంచ్‌కు మాతృవియోగం

*తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆమె తల్లి రామకోటమ్మ (85) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. గ్రామంలో ఎంతో సౌమ్యురాలిగా పేరున్న రామకోటమ్మ మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆమె మరణ వార్త తెలియగానే సర్పంచ్, ఉప సర్పంచ్ బండి బాలశౌరి, ముత్తారెడ్డి, కృష్ణారెడ్డి రామకోటమ్మ పార్ధీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## అంజనాపురంలో యువకుడు అనుమానాస్పద మృతి

*తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

అంజనాపురం గ్రామానికి చెందిన యువకుడు మూడు పవన్ (26) అనే ట్రాక్టర్ డ్రైవర్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడని కొందరు, ఫ్లెక్సీ విషయంలో ఘర్షణ జరిగిందని మరొకరు ఆరోపిస్తున్న తరుణంలో పవన్ చీరతో ఫ్యాన్‌కు ఉరెసుకుని మృతిచెందాడు. ఈ మేరకు పోలీస్‌లు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గోదావరిలో పడి జాలరి మృతి

*అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 26*

ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి జాలరి మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.అశ్వాపురం సి ఐ జి అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంచింత్రియాల గ్రామానికి చెందిన నాగుల వెంకటరమణ గోదావరిలో చేపలు పట్టడానికి వెళ్లి ఈరోజు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ప్రమాదవశాత్తు మోటార్ బోట్ ఫ్యాన్ కి దుప్పటి ఇరుక్కోవడంతో గొంతు బిగించబడి గోదావరిలో పడిపోయి మరణించినాడని, అట్టి మృతదేహం కోసం స్థానిక జాలరులు,గ్రామస్తులు, ఫైర్ డిపార్ట్మెంట్, డిడిఆర్ఎఫ్ టీం అశ్వాపురం పోలీస్ వారితో కలిసి ఐదు ఆరు గంటలు వెతకగా మృతదేహం లభించిన దన్నారు. మృతుని తమ్ముడు నాగుల సింహాచలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం పూర్తి అయినది అని తెలిపారు.



# క్రీడల అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట

**క్రీడాకారులు క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి క్రీడలు**

**శారీరక మానసిక ఉల్లాసానికి దోహదం**

**ప్రభుత్వ ప్రోత్సాహం ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్రస్థాయి సీనియర్ మోడ్రన్ కబడ్డీ పోటీలు**

**ప్రారంభ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,**

**రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పిలుపు క్రీడా పోటీలు నిర్వాహకులు అరెం రవి, ఈసం**

**రంగారావులను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభు త్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తుం దని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి ప్రభుత్వ జూనియ ర్ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సీని యర్ పురుషుల మోడ్రన్ కబడ్డీ పోటీ లను శుక్రవారం లాంఛనంగా ప్రారంభిం చారు.క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా పోటీలను ప్రారంభించిన అనంత రం జరిగిన సభలో క్రీడాకారులు,విద్యార్థు లను ఉద్దేశించి వారు ప్రసంగించారు. క్రీడాకారులు క్రీడారంగంలో రాణించి ఉన్న త శిఖరాలను అధిరోహించి భావి జీవితా న్ని బంగారు మయం చేసుకోవాలని పి లుపునిచ్చారు.ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సా హకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయ ని ఐక్యమత్యాన్ని సైతం పెంపొందిస్తాయ ని అన్నారు.విద్యార్థులు విద్యారంగం తో పాటు క్రీడారంగంలోనూ రాణించి ఆద ర్శంగా నిలవాలని అన్నారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన జట్లు నూతన సంవత్సరం జనవరిలో ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు.రాష్ట్ర నలు మూలల నుండి వందలాదిమంది క్రీడాకా రులు పోటీల్లో పాల్గొనేందుకు త ం లి వ చ్చారు. తొలి ం జు నల్గొండ,యాదాద్రి భువ నగిరి జిల్లా జట్ల మధ్య కబడ్డీ పోటీలు కొనసాగాయి.పోటీల్లో క్రీడాకారులు ఉత్సా హంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించడం తో క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు, స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి మోడరన్ కాబట్టి పోటీలను ఏజెన్సీ ప్రాంతమైన కామేపల్లి లో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఉ పాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు అరెం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం రంగారావు లను ఎమ్మెల్యే కనకయ్య,గోపాల్ రెడ్డి అభి నందించారు.వారి కృషి పట్టుదల,ప్రత్యేక చొరవను,క్రీడాకారుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ తెలంగాణ మోడల్ కబడ్డీ కుంభం రామ్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,ఎస్సై పి.శ్రీకాంత్,కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, సొసై టీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, నాగ మణి, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్‌జిల్లా అధ్యక్షులు అరెం రవి, ప్రధాన కార్యదర్శి ఈసం రంగారావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోట కూరి శివయ్య,అజ్మీర రాందాస్ నాయక్,దొడ్డిగర్ల సుందరం,అంతోటి అచ్చయ్య,కొర్ర రాములు,అజ్మీర రాజు నాయక్, భూక్య సీతారాములు, ఎల్లమద్ది నరసింహారావు, కోటగిరి రాము,భాగం రంగారావు, రాయ ల లక్ష్మయ్య,అజ్మీర రవి, అజ్మీర చిన్న, ఏ.హరి, పగిళ్ల రామకృష్ణ,అజ్మీర భాస్కర్, కుమార్, గుడివాడ శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.



## రోషిరెడ్డి పార్థీవ దేహానికి ఘననివాళి అర్పించిన చందూనాయక్..



సారపాక ప్రభాతవార్త :
బూర్గంపాడు మండలం సారపాకలో కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ సభ్యుడుగా, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పాలకవర్గం సభ్యులుగా సేవలందించిన యడమకంటి రోసిరెడ్డి (57) శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న సారపాక మాజీ సర్పంచ్ ధారావత్ చందూనాయక్ రోసిరెడ్డి స్వగృహానికి వెళ్ళి ఆయన పార్థీవ దేహానికి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీలో ఆయన చేసిన అమోఘమైన సేవలు అందించారని, కాంగ్రెసు పార్టీ అధిష్టానంతో ఆయనకున్న సేవలు కొనియాడారు. సారపాక ప్రాంతవాసులు ఓ మంచి నాయకుణ్ణి కోల్పోయిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస్ రెడ్డి, ఝర్పలా భద్రు, గుగ్లోత్ రాంబాబు, తేజావత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ కిషన్, గుగ్లోత్ గణేష్, గుగ్లోత్ విక్రమ్, భూక్య దేవిడ్, నూణావత్ రాజు ఆయనవెంట ఉన్నారు.

## మిస్ టీన్ ఇండియాను అభినందించిన ఇమ్మంది

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :
రాజస్థాన్ రాష్ట్రంలో జైపూర్ లో జరిగిన ఫరెవర్ స్టార్ ఇండియా సీజన్ లో మిస్ టీన్ ఇండియా 2025 తెలంగాణ రాష్ట్రం నుండి మన భద్రాచల పటానికి చెందిన ప్రీతి యాదవ్ గెలుపొంది శుక్రవారం భద్రాచలానికి వచ్చిన సమయంలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు కలిసి ఆమెను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమంది నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మన భద్రాచలానికి చెందిన యువతి యువకులు అందరూ చదువుతోపాటు క్రీడా, సాహిత్యం, కళా పోషణలు అన్నింటిలో ముందుండి మన భద్రాచల ఖ్యాతిని అంబరాన్ని అంటే విధంగా చేయాలని కోరారు.



## నేడు తెప్పోత్సవ ఘాట్ వద్ద ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్, నది హారతి కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాచలం ప్రభాతవార్త :





యేరు - భ రివర్ ఫెస్టివల్ లో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి భద్రాచలం తెప్పోత్సవ ఘాట్ వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం మరియు నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సుమారు 230 మంది లోకల్ యువత పాల్గొనే ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ (ఫ్లాష్ మొబ్ పెర్ఫార్మన్స్) (ఒకేసారి నృత్యం) ప్రధాన ఆకర్షణగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, నదుల పట్ల అవగాహనను పెంపొందించే విధంగా ఈ ప్రదర్శనలు రూపొందించబడ్డాయని తెలిపారు. ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ అనంతరం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నదుల సంరక్షణ, ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు.

## సిఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

చర్ల, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):
ఛత్తీస్‌గఢ్ లోని మారుమూల గ్రామాలలో సిఆర్పీఎఫ్ 228వ బెటాలియన్ కంపెనీ నేతృత్వంలో కోరగుట్ట జిడిపల్లి1 జిడిపల్లి గ్రామ ప్రదేశాలలో వైద్య శిబిరాలను మాడురోజులపాటు చేపట్టింది. కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు మార్గదర్శకత్వంలో డిప్యూటీ కమాండెంట్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ వర్మ ఈ (సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్) నిర్వహించారు. ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ మలేరియా పరీక్ష మరియు చికిత్స గర్భిణీ స్త్రీలకు వైద్య సహాయంతో పాటు ఐరన్ మరియు కాల్షియం మాత్రలు అందించారు. మూడు శిబిరాలలో చుట్టుపక్కల గ్రామాల నుండి వృద్ధులు పిల్లలు మరియు మహిళలు సహ సుమారు 490 నుండి 500 మంది గ్రామస్తులకు వైద్య చికిత్సలు అందించారు. ఈ ప్రాంతాలలో భద్రతతో పాటు వైద్య సహాయం అందించడం సమాజం పట్ల సిఆర్పీఎఫ్ యొక్క నిబద్ధత మరియు అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని ప్రజా అవసరాలను తీర్చడంలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు అన్నారు.






## నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :
శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం నిజరూపం శ్రీ రామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు నిజరూపంలో ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం స్వామివారికి తిరువిధి సేవను నిర్వహించారు అలాగే పర్ణశాల దేవాలయంలో ధనుర్మాసం వ్రత మహోత్సవాల్లో భాగంగా 11వ రోజు స్వామివారికి పాసుర విన్నపం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు దేవాలయ వేద పండితులు పలువురు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు








## ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యాలయం ఆవరణలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు సిపిఐ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశంలో కార్మికులకు కర్షకులకు అన్ని వర్గాల ప్రజలకు ఈ వందలలో అనేక పోరాటాలు నిర్వహించడమే కాకుండా దేశంలో ప్రజల కోసం ఉద్యమాల పోరాటాలు నిర్వహించి అనేక హక్కులను చట్టాలను .సాధించిందని అన్నారు . భారతదేశంలో సిపిఐ వందేళ్ళ ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారని ఇదే ఉత్సాహంతో ప్రజల సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు చేయడానికి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఈ వందల లో కొన్ని లక్షల ఎకరాల భూములను ఆదివాసులకు పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉందని అన్నారు. పేద ప్రజల కోసం కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకురావడంలో సిపిఐ పాత్ర కీలకమైందని అన్నారు. భద్రాచలం డివిజన్లో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాల భూ పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. అనంతరం సిపిఐ వందేళ్ళ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులు అందరూ ఆనందంగా సంతోషాలతో వందల వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మా రెడ్డి శివాజీ ,నాయుడు ,వెంకటేశ్వర్లు ,భాస్కరరావు ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ ,శ్రీనివాస్ ,శోభన్, ఉమాదేవి ,కుమారి ,వెంకటమ్మ సాయి, భాస్కర్ ,సతీష్ , శంకర,సిపిఐ వార్డు మెంబర్ తుర్రం మహేష్ ఏడుకొండలు ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చందు నాయక్ ఔదార్యం

**- మామిడాల సాయి కుటుంబానికి రూ.40,000ల ఆర్థిక సహాయం**

**సారపాక ప్రభాతవార్త :** బూర్గంపాడు మండలం సారపాక నివాసి మామిడాల సాయి వెంకట్రామ అయ్యప్పస్వామి మాల (కన్నెస్వామి) వేసుకుని మాల విరమణ నిమిత్తం శబరిమలై వెళ్లి అయ్యప్ప దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై కేరళ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న సారపాక మాజీ సర్పంచ్ ధారావత్ చందూనాయక్ సాయి కుటుంబ సభ్యులకు రూ. 40000ల అందించి ధైర్యంగా ఉండాలని త్వరలోనే సాయి కోలుకొంటాడని అన్నారు. సారపాక లో వైష్ణవి మిల్క్ డిస్ట్రిబ్యూటర్ గా అందరికీ సుపరిచితుడైన యువకుడు సాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఝర్పలా భద్రు ,గాదె శ్రీనివాస్ రెడ్డి, గుగ్లోత్ రాంబాబు,తేజావత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ కిషన్, గుగ్లోత్ గణేష్, గుగ్లోత్ విక్రమ్, భూక్య దేవిడ్, నూణావత్ రాజు,భూక్య హరి లు ఉన్నారు.



# మరువలేని చిరునవ్వు.. మాయని జ్ఞాపకం: రోసిరెడ్డి

- పలువురి ప్రముఖుల ఘన నివాళి

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, అభిమానులు

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 27,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ నాయకుడు యడమకంటి రోసి రెడ్డి రాజకీయాల్లో పదవుల కంటే ప్రజాభిమానమే మిన్న అని నమ్మి, తుదిశ్వాస వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన నాయకుడు రోసిరెడ్డి. ఆయన మరణం రెడ్డిపాలెం గ్రామంతో పాటు జిల్లా మొత్తాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. రాజన్న నమ్మిన బంటుగా ప్రస్థానందివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి రోసిరెడ్డి అత్యంత ఆత్మీయుడు. రాజన్న పాదయాత్ర సమయంలోనూ, ఆ తర్వాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలోనూ ఆయనది కీలక పాత్ర.సిద్ధాంత బలం: కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీ వెంటే నడిచిన నిబద్ధత గల నాయకుడు.టీపీసీసీ సభ్యుడిగా: రాష్ట్ర స్థాయిలో పార్టీ గళాన్ని వినిపిస్తూనే, స్థానికంగా సామాన్యుడి గొంతుకగా నిలిచారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ట్రస్ట్ సభ్యులుగా పనిచేశారు.





- చిరునవ్వు ఆయనే ఒక బ్రాండ్

రాజకీయ నాయకులంటే గంభీరంగా ఉండాలనే భావనను రోసిరెడ్డి పటాపంచలు చేశారు. ఆయన పేరు వినగానే గుర్తుకు వచ్చేది ఆయన ముఖంలోని అమాయకపు చిరునవ్వు.పలకరింపు: పార్టీ ఏదైనా, కులమతాల పట్టింపు లేకుండా ఎదురుపడిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా అడిగే తీరు ఆయనను అజాతశత్రువుగా నిలబెట్టింది.



- సమస్యల పరిష్కారం:

తన స్వగ్రామం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఏ ఇంట కష్టం వచ్చినా పెద్దన్నలా ముందుండేవారు.విధి ఆడిన వింత నాటకంలో ఉత్సాహంగా ప్రజల మధ్య ఉండాల్సిన వ్యక్తిని మృత్యువు గుండెపోటు రూపంలో కబళించడం దురదృష్టకరం. మృత్యువుతో పోరాడి ఆయన తుది శ్వాస విడవడం, ఆ ప్రాంత ప్రజలు తమ ఇంటి పెద్దను కోల్పోయినంత వేదనను మిగిల్చింది.

- ఒక తరం ముగిసింది..

విలువలు విశ్వసనీయత రాజకీయాలకు నిలువుటద్దంలా నిలిచిన రోసిరెడ్డి మరణం భర్తీ చేయలేనిది. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పంచిన ఆత్మీయత, చేసిన సేవలు భద్రాద్రి జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి."మనీషి మరణించినా.. ఆయన పంచిన చిరునవ్వు, నిలిపిన విలువలు ఎప్పటికీ సజీవమే."

- పలువురు ప్రముఖుల ఘన నివాళి



రోసి రెడ్డి మరణ వార్త తెలియగానే పలువురు ప్రముఖులు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల రాజకీయ పార్టీల నాయకులు ఆయన రాజకీయ సమయంలో అతనితో దగ్గరగా ఉన్న అధికారులు పార్థీవ దేహాన్ని సందర్శించారు. పినపాక నియోజకవర్గం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామాలయం ఈవో దామోదర్ రావు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అని రాజకీయ పార్టీల నాయకులు యూనియన్ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

- నేడు వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు

నేడు రెడ్డిపాలెం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నిజాయితీకి నిలువుటద్దం అటల్ బిహారీ వాజ్పేయి

- భారతదేశ దశ దిశను మార్చిన వ్యక్తి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఐఎంఏ హాల్ కొత్తగూడెం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జీవికే మనోహర్ రావు, కుంజా ధర్మ, జంపన సీతారామరాజు, జిల్లా కార్యదర్శి నోముల రమేష్, జిల్లా నందున్న 28 మండలాల అధ్యక్షులు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ దశ దిశను మార్చిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్పేయి అని నిజాయితీకి నిలువుటద్దం రాబోయే తరాలకు రాజకీయాలు ఎలా చేయాలి,ఎలా చేయకూడదు అని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని నిలుపుకోవచ్చు అయినా ఎవరి మద్దతు తీసుకోకుండా ప్రధానమంత్రి పదవిని తునప్రాయంగా వదిలేసి ప్రజా తీర్పు గురించి ప్రజల్లోకి పోయిన మహనీయుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని దొంగ ఓట్లని ఎలా తీసివేయాలి అని, సర్ అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకొని ప్రజల్లోకి వెళుతూ నిజమైన భారతీయ ఓటర్లను గుర్తించే ప్రక్రియ జరుగుతుందని ఇది దేశవ్యాప్తంగా జరుగుతుందని దీనికి అన్ని పార్టీలతో పాటు ఈ దేశ ప్రజలు మద్దతు తెలపాలని అన్నారు. ఈ సందర్భంగా కుంజా ధర్మ మాట్లాడుతూ... ఒక గిరిజన మహిళ ద్రౌపతి ముర్ము గారిని రాష్ట్రపతిని చేసిన భారతీయ జనతా పార్టీకి అభినందనలు తెలియజేశారు ఈ విధంగా ఏ పార్టీలో నైనా జరుగుతుందా అని ఈ సందర్భంగా ప్రతిపక్షాలను ప్రశ్నించారు. రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ మాట్లాడుతూ... దొంగ ఓట్లు ఉన్నాయని ఈ దేశ ప్రతిపక్ష నాయకుడు పదేపదే ప్రజలను తప్పు ద్రవ పట్టిస్తున్నాడని నీ దగ్గర ఉన్న సమాచారాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారులు ఇవ్వమని కోరితే పారిపోయిన వ్యక్తి ఈ దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పే రాహుల్ గాంధీ ఇప్పుడు తీసివేసే ఓట్లు ఎక్కడి వారు ఎక్కడి వారని ఈ దేశాన్ని 50 సంవత్సరాలు పరిపాలించిన నీకు తెలియదా అని రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ ప్రశ్నించారు. కార్యకర్తలు ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని బూత్ లెవల్ లో భూత్ అధ్యక్షులు బూత్ కమిటీ పటిష్టంగా పనిచేసే రాబోయే బాధ్యత మండల కమిటీది మండల అధ్యక్షుల దేనిని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సందర్భంగా వార్డు మెంబర్గా గెలిచిన వారిని, పోటీ చేసిన అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్లే ఇవ్వాలి

- డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ డిమాండ్

ఖమ్మం, డిసెంబర్ 26, ప్రభాతవార్త: డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) డిమాండ్ చేస్తోంది. అక్రిడిటేషన్ల విషయమై ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252ను సవరించి డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని డీజేఎఫ్ టీ కోరుతోంది. ఖమ్మంలోని వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టుల బృందం శుక్రవారం సమావేశం అయింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వాన్ని తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా నిలిచేందుకు హామీ ఇచ్చారు. ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడించారు. అక్రిడిటేషన్ల సమస్యను వివరించారు. రెండు రకాల కార్డుల విధానాన్ని తొలగించి, గతంలో ఇచ్చినట్టే అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, వర్కింగ్ జర్నలిస్టులను వేరు చేసేలా ఉన్న జీవో 252 ను వెంటనే సవరించాలని కోరారు. మొఫిసిల్, స్పోర్ట్స్, ఫీచర్స్ సినిమా, వెబ్, కల్చరల్, బిజినెస్ డెస్క్ లలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అండ్ కార్టూనిస్టులు అందరికీ గతంలో లాగే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డీజేఎఫ్ టీ కోరింది. శనివారం నుంచి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు.

- డీజేఎఫ్ టీ కన్వీనర్గా వెంకటేశ్వరరావు..

డీజేఎఫ్ టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్గా కాంకూరి వెంకటేశ్వరరావు ( ఆంధ్రజ్యోతి), కో కన్వీనర్లుగా కేతిరెడ్డి అచ్చిరెడ్డి (సాక్షి ), వంశీ ( ఆంధ్రప్రభ), వెంకటేశ్ (వార్త) శాబాదు కరుణాకర్ రెడ్డి (నవతెలంగాణ) ఎన్నికయ్యారు.



# మట్టిలో మాణిక్యాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు. ఆదినారాయణ

**మంగపేట డిసెంబర్26, ప్రభాతవార్త:** మంగపేట మండలం చేరుపల్లి ఎస్ సీ కాలనీలోని ఎదురుగట్ల రామస్వామి కొడుకు ఎదురుగట్ల రాజ్ కుమార్ అథ్లెటిక్స్ రన్నింగ్ విభాగం లో సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి మెడల్ తీసుకున్నాడు, అదేవిధంగా ఇదే కాలనీకి చెందిన యెంపెల్లి ఎల్లయ్య (లేట్ ) కుమారుడు యెంపెల్లి రంజిత్ అథ్లెటిక్స్ జావిలిన్ త్రో విభాగంలో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి పోటీలో రెండో ర్యాంక్ సాధించి మెడల్ తీసుకున్నారాని తెలిసిన వెంటనే ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ బీ సీ సెల్ మంగపేట మండల అధ్యక్షులు ముతినేని ఆదినారాయణ తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి చెరుపెల్లి గ్రామస్తులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు సమక్షంలో శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియ జేయడం జరిగింది.ఈ సందర్బంగా చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, అట్టడుగు పేద దళిత కుటుంబంలో పుట్టిన ఈ యువకులు మారుమూల కు గ్రామం నుండి రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్ సాధించడం చాలా అభినందించ దగ్గ విషయం అని వీరిని గ్రామంలో ఉన్న యువకులు ఆదర్శం గా తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని తెలియజేశారు. వీరి ప్రతిభని రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి నేషనల్ స్థాయిలో రానించడానికి సహాయ సహకారాలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ముతినేని ఆదినారాయణ మాట్లాడుతూ వీరు రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించిన మా గ్రామానికి గొప్ప పేరు తీసుకువచ్చారని వీరు ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామస్తులందరి సహాయ, సహకారాలు ఉంటాయాని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ రామ్మోహన్,ఎదురుగట్ల రామస్వామి,తెలంగాణ అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, గ్రామస్థులు యెంపెల్లి తరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## దోపిడీ రహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

### ఘనంగా సీపీఐ101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:



భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అమూల్యమైనదని, త్యాగాలు, సమరశీల పోరాటాలు, ఉద్యమాలతో మహోన్నతమైన చరిత్ర సీపీఐ పార్టీ సొంతం అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. పార్టీ101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాలను పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంబిస్తుందన్నారు. దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటితం చేసేందుకు సీపీఐ కృషి చేస్తుందని అన్నారు. నవ సమాజ స్థాపన, సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, నాయకులు మధు, గుడిమెట్ల సీతయ్య, రాజేశ్వరరావు, గుండపిన్ని మధు, కొండా వీరయ్య, రాము, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్, బడుగు వీరస్వామి, లక్ష్మీనారాయణ, శంకర్, పసుపులేటి పవన్, భాస్కర్, సంతోష్, వెంకటప్పయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

### ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకము



పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఇట్టి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రేపే కిన్నెరసాని గురుకులం స్వర్ణోత్సవం

### గురుకుల పాఠశాలలో స్వర్ణోత్సవ ర్యాలీ

### నినాదాలతో మారుమోగిన కిన్నెరసాని ప్రాంతం బడి పిలుస్తుంది: కార్యక్రమ కన్వీనర్ చక్రవర్తి

పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల నందు పాఠశాల గేట్ నుండి రాజాపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై గురుకులం, స్వర్ణోత్సవ వేడుక విజయవంతం కావాలి ఖీఅనీ నినాదాలతో డ్యామ్ సైట్ ఏరియా మారుమోగిపోయింది. స్థానిక సర్పంచ్ వజ్జా రామకృష్ణ జెండా ఊపి ప్రారంభం చేసి ఆదివారం జరిగే కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా స్థానిక సర్పంచ్ స్వర్ణోత్సవ ర్యాలీ ప్రారంభించారు. ఈ ఆదివారం జరిగే కార్యక్రమం విజయవంతం కావాలని 100కిలోమీటర్లు పాదయాత్ర చేసినందుకు గాను తేజావత్ హరిలాల్ కు పూర్వ ఉపాధ్యాయులు యస్కె ఖాదర్, రమేష్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, ధా రావత్ తావురియా, గొంది వెంకటేశ్వర్లు, పడిగా సత్యనారాయణ. రమేష్ రాథోడ్,హాతీరం తదితరులు శాలువాతో సత్కారం చేశారు. కెనరా బ్యాంకు పాల్వంచ బ్రాంచ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ వితరణ చేసారు. కాగా పాఠశాల అభివృద్ధి కోసమే కాకుండా పూర్వ ఉపాధ్యాయులను సన్మానం చేయటం, తన సర్వీస్ కాలంలో ఈ వేడుక జరగడం అదృష్టం అనీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రవి రాథోడ్, నజీర్, ఈరులాల్, కుంజా రాజేష్,భీముడు, హాతీరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో కలెక్టరేట్

### జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పిలుపులో భాగంగా రేపు చలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలపనున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. శనివారం జరిగే కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డెస్క్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్ లు, ఫొటో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలనీ కల్లోజీ శ్రీనివాస్ కోరారు.

## సివిల్ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ తౌటం లక్ష్మి

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త;



మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని సర్పంచ్ తౌటం లక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న ప్రభుత్వ వైద్య సేవలపై సూపరిండెంట్ శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆస్పత్రి అభివృద్ధికి , వైద్య సేవల కోసం తమ వంతు కృషి చేస్తామని సూపరిండెంట్ శ్రీకాంత్ కు తెలియజేశారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యుడు నవీన్ ఉన్నారు.

## ములకలపల్లిలో ఘనంగా సిపిఐ వందేళ్ల వేడుకలు

### ఎర్రజెండాను ఆవిష్కరించిన ఉపసర్పంచ్ పువ్వాల లలితరావు

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాల మైలురాయిని అధిగమించి 101వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు శతాబ్ది వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించాయి. స్థానిక సిపిఐ మండల కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మరియు సిపిఐ నాయకులు పువ్వాల లలితరావు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఖీసిపిఐ జిందాబాద్ఖీ అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మారుమోగాయి. పేదల పక్షాన పోరాటమే సిపిఐ లక్ష్యంకార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరటి రమేష్ మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ ఎన్నో అణచివేతలను, కుట్ర కేసులను ఎదుర్కొని నిలిచిందని అన్నారు. దేశ సమైక్యత కోసం ఎందరో కామ్రేడ్లు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన మండిపడుతూ.. "చట్టసభల్లో ఆర్థిక అరాచక శక్తులు పెరిగిపోయి, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను దోచుకుంటున్నాయి. ఇలాంటి తరుణంలో సబ్బండ వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నది కేవలం కమ్యూనిస్టు పార్టీయే" అని స్పష్టం చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల గొంతుకగా నిలబడేది ఎర్రజెండానే అని, గ్రామం గ్రామాన ఈ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఉత్సాహంగా పాల్గొన్న నేతలు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు వంకుదోత్ వీరు, మాజీ కోఆప్షన్ సభ్యులు షైక్ జబ్బార్, త్రీస్త్రీ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, కందిమల్ల నాగరాజు, తాండ్ర సమ్మయ్య పాల్గొన్నారు. హమాలీ మండల నాయకులు మిరియాల వెంకన్న, పసుపులేటి వెంకటేష్, లక్ష్మీపతి, సాయి, రావుల రమేష్, రాచరి రవీంద్ర, శేఖర్ రాజు, కేసుబోయిన వెంకన్న, నరేంద్ర తదితర సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కార్మికుల కర్షకుల అండ ఎర్రజెండా సిపిఐ జెండా ఆవిష్కరించిన గుగులోత్ రామ్ చందర్

టేకులపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

టేకులపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 101 సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ కేక్ కట్ చేసుకుని అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రామ్ చందర్ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత గడ్డమీద సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ జరుగుతుందని వందేళ్ల ప్రస్థానం ముగింపు భారీ బహిరంగ సభ ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరుగుతుంది. ప్రతినిధులు 40 కమ్యూనిస్టు దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారని ఈ బహిరంగ సభను జయప్రదం చేయవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ఈ ఎర్రజెండా అని రక్త బిందువు రంగులో మెరిసి విప్లవ సంకల్పం అది చెమటతో కార్మికుడి ఆయుధంగా రైతు గుండెల్లో న్యాయం కోసం నిలబీసిన ఈ ఎర్రజెండా అని జైలు గోడలను తాకిన ధైర్యం ఆఖరి తట్టుకొని సామానత్వం కోసం పోరాడిన ఎర్ర జెండా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర పేద ప్రజల కోసం పోరాడింది సిపిఐ అని సిపిఐ అని రాంచందర్ తెలిపారు. మండల నాయకులు అయితా శ్రీరాములు గుగులోతు శ్రీను ఇస్లావత్ రవీందర్ యువరాజు హమాలి మేస్త్రి మంచా శంకర్ మురళి గుగులోతు సోనీ విజయలక్ష్మి మోతి విజయమ్మ అరుణ మణి విజయ తదితరులు పాల్గొన్నారు.



# నేడు నేలకొండపల్లి ఖమ్మం రూరల్ మండలాల్లో భట్టి విక్రమార్క పర్యటన

## - 28న మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

## - మధిర మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ



మధిర డిసెంబర్ 26 ప్రభాతవార్త :

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల27 28 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారు. 27న శనివారం ఆయన నేలకొండ పల్లి మండలంలోని అనంత నగర్ లో, ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఆయన రాష్ట్ర రెవెన్యూ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి భూమి పూజలు చేస్తారు. సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే సభ కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. 28న ఆదివారం ఉదయం 9 నుండి 10:30 వరకు క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు . తర్వాత మధిర మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణ సముదాయానికి ఆయన భూమి పూజ చేస్తారు. అనంతరం అక్కడ ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనల క్రమంలో వివిధ శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు. రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పర్యటనలో ప్రధానంగా ఎక్కువ సమయాన్ని ఆయనప్రజలతో గడపనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన వివరాలను క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.




# వందేళ్ళ ఉద్యమ చరిత్రను తలిపించేలా సంబురాలు

## - జనవరి 18న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం

## - పార్టీ శ్రేణులకు బెజవాడ రవిబాబు పిలుపు

మధిర ప్రభాతవార్త:




పేద బడుగు బలహీన వర్గాలు కార్మిక కర్షక రైతు మహిళా యువజనుల పక్షాన వందేళ్లుగా చేసిన పోరాటాలు ఉద్యమాల స్ఫూర్తిగా సంబరాలు నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన కొనసాగిన కార్యక్రమంలో ముందుగా వందేళ్ల అరుణ పతాకాన్ని బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూకమ్యూనిజం అజరామారం అన్నారు. మనిషి మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిస్టులు ఉంటారని ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అనేక పోరాటాలు త్యాగాలు చేసిందని రాబోయే వందేళ్లు కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని అన్నారు. జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, పట్టణం నుంచి దండుగా కదలాలని,అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలన్నారు.సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా,ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, అందుకు పార్టీ శ్రేణులు సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని రవిబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, జల్లా బ్రహ్మం,వంగా శేషగిరిరావు,అన్నవరపు సత్యనారాయణ,ఊట్ల కామేశ్వరరావు,పున్నవల్లి అప్పారావు,నరసింహారావు, మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం కమిటీ

## - చొప్పకట్లపాలెంలో అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ విగ్రహం

## - ఏప్రిల్ 14న విగ్రహావిష్కరణకు నిర్ణయం



**బోనకల్, ప్రభాతవార్త :** చొప్పకట్లపాలెం గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి చేసేందుకు నూతనంగా కమిటీ ఏర్పడింది. శుక్రవారం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.ఏప్రిల్ 14, 2026న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆవిష్కరణ జరిపేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులుగా ఉపసర్పంచ్ పల్లా కొండల రావు, గౌరవ సలహాదారులుగా మొదటి వార్డు సభ్యులు దారెల్లి వెంకటేశ్వర్లు, కోటపర్తి సురేష్, దారెల్లి కృపానందం లను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారెల్లి రాంబాబు, కార్యదర్శిగా అందోసు శరత్, కోశాధికారిగా దారెల్లి సతీష్ లతో పాటు మరో 16 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో ఈ విగ్రహం నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ నిర్ణయించింది. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం ఇప్పటిదాకా జరిగిన జమా ఖర్చులను చూసి, ఇకపై చందాలను బ్యాంకు ఖాతా ద్వారా నిర్వహించాలని తీర్మానించారు. ఇప్పటిదాకా పనిచేసినవారితోపాటు కలిసి వచ్చే ప్రతి ఒక్కరి సహకారం తీసుకోవాలని ఏ విషయంలోనూ ఎటువంటి భేషజాలకు పోకూడదని నిర్ణయం చేశారు. విగ్రహదాతతో పాటు, చందాలు ఇచ్చినవారి వివరాలను శిలాఫలకంపై ముద్రించి విగ్రహం దిమ్మెపై ప్రదర్శించాలని నిర్ణయం చేశారు. అభ్యుదయవాదులు లేదా ఉన్నతాధికారులచేత విగ్రహాన్ని ఆవిష్కరింపచేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, బూసి కొండలరావు, దారెల్లి రాంబాబు, దారెల్లి సతీష్, దారెల్లి శ్రీను, కోటపర్తి వేణు , మనోజ్ లు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఎదుగుదలను ఓర్వలేకే అక్రమ కేసులు

## - ప్రజల మధ్య ఉన్న నాయకులను అర్ధరాత్రి అరెస్టులు ఎందుకు

## - ప్రజాస్వామ్యవాదులను కలుపుకొని అక్రమ కేసులు నిర్బంధాలపై పోరాడుతాం

## - సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు




మధిర డిసెంబర్ 26 ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గంలో ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల మద్దతును పొందుతున్న సిపిఎం పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అక్రమ కేసులను బనాయించి అరెస్టులు చేస్తున్నారని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు విమర్శించారు. శుక్రవారం మధిరలోని పార్టీ కార్యాలయం బోడేపూడి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొర్లపాడు గ్రామానికి చెందిన తమ పార్టీ ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ తో పాటు ఇరువురు ఉద్యోగులను నిరుద్యోగులను వృద్ధుడిని రైతుని పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన చిన్న వివాదంను హ త్యాయత్నంగా కేసులు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విలువలను నీరుగార్చడమేనన్నారు. ప్రజల మధ్య రోజు ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్న వారిని ఉగ్రవాదులు దేశద్రోహుల లాగా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో సిపిఎం పార్టీ గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బలమైన ప్రతిపక్ష పాత్ర నిర్వహించిందని అన్నారు. రోజురోజుకు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ ఎదుగుదలను కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. రాజకీయంగా భవిష్యత్తులో ప్రతిబంధకం కానున్న పరిస్థితుల నేపథ్యంలో సిపిఎం పార్టీ నాయకుల పై కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగడం జరుగుతున్నదన్నారు. సంఘటనలపై పోలీసు యంత్రాంగం పారదర్శకంగా విచారణలు చేయకుండా సిపిఎం నాయకులు నే టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందని దీనికి ఆలపాడు గ్రామంలో తొర్లపాడు గ్రామంలో జరిగే సంఘటనలే ఉదాహరణలని అన్నారు. అధికార పార్టీ హోదాను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండదండలతో చట్టాన్ని పావుగా వాడుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలో సిపిఎం నాయకుడి హత్య జరిగి రెండు నెలలు గడుస్తున్నా నేరస్తులను కనీసం గుర్తించలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న పార్టీగా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని ప్రజలపై కొనసాగిస్తున్న నిర్బంధాలను తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్య వాదుల మద్దతుతో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మంద సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మందడపు ఉపేందర్ రావ్ తేలపోలు రాధాకృష్ణ పెంటి వెంకట్రావు పాల్గొన్నారు.

# జిల్లాకలెక్టర్ బొజ్జకుప్ప గ్రామ సందర్శన

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సాయంత్రం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన బొజ్జికుప్ప గ్రామాన్ని సందర్శించారు గిరిజన సాంప్రదాయాలు సాంస్కృతికలు ఉట్టిపడేలా టూరిస్టులను ఆకర్షించాలని గిరిజన వంటకాలు ఆహారాలను వారికి తెలియజేసేలా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ప్రజల జీవనశైలిని వాళ్ళకి వివరించేలా ప్రయత్నించాలని గ్రామస్తులకు తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను సాదరంగా ఆహ్వానించి గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేశారు ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామంలో టూరిస్ట్ ప్రదేశంగా తీర్చిదిద్దాలని గత సంవత్సరం నుండి జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని తరచూ సందర్శించి ఆ ప్రాంత ప్రజలకు అధికారులకు తగు సూచనలను సలహాలను అందించారు ఈ క్రమంలో శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ ప్రతినిధి కుశల్ దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ గిరిదావర్లు కల్లూరి వెంకటేశ్వర్లు నరసింహారావు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం

### ప్రజల తీర్పుతోనే మండలంలో
### కాంగ్రెస్ విజయకేతనం
### కాంగ్రెస్ కే పట్టం కట్టిన ప్రజానీకం

**ఆళ్లపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయం ప్రజల నమ్మకానికి ప్రజాస్వామ్య విలువలకు అద్దం పడుతుందని ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును అధికారానికి కాదని నిజాయితీకి ప్రజల పక్షాన నిలిచే రాజకీయానికి ఇచ్చిన మద్దతుగా అని ఈ విజయం సందర్భంగా ప్రజలందరికి అభినందనలు తెలుపుతున్నానని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అభినందన సభలో వారు పాల్గొని పార్టీ శ్రేణులలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల అభ్యర్థులకు శాలువలతో సత్కరించి సన్మాన కార్యక్రమం చేశారు.



గెలుపొందిన అభ్యర్థులకు ఆత్మ విశ్వాస్వాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఒక్క నాయకుడు విజయమేగాక ప్రతి కార్యకర్త చేసిన పోరాటానికి ప్రతి ఓటరు వ్యక్తం చేసిన ఆశకు ప్రతిబింబమని వారన్నారు. ప్రజల సమస్యలు నేరుగా వినే రాజకీయమే కాంగ్రెస్ పార్టీ బలమని ప్రజలతో కలిసి నడిచే విధానమే తమ మార్గమని వారన్నారు .ఈ మండల కేంద్రంలో ఘనంగా విజయం సాధించినందుకు ప్రత్యేకంగా ఈ మండలం మీద బాధ్యతను పెంచిందని రాబోయే రోజులలో పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రజాసేవ సంక్షేమ కార్యక్రమాలలో కాంగ్రెస్ పాత్ర మరింత స్పష్టంగా కనిపిస్తుందని దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఐక్యత అంకితభావం ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ పినపాకలో మరింత బలంగా నిలబడి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఈ అభినందన సభ ఘనంగా ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య, సభ అధ్యక్షులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు గలిగ సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మండల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పు విజయవాడ శాసనసభ్యులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు దివంగత వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు రామిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వంగవీటి రంగా చిత్రం పటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా



నిరుపేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన మహా వ్యక్తి వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, సొసైటీ డైరెక్టర్ సిరిశెట్టి రామారావు, వెంగన్నపాలెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ సిరిశెట్టి చిన్న సుబ్బారావు, చౌడం నరసింహారావు, బాపట్ల వెంకటేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, ఉసికల వెంకటేశ్వర్లు, పెంటికల వీరబాబు, గోపు రామకృష్ణ, చౌడం సాయికుమార్, ఉసికల రమేష్, వరికూటి రామారావు, పాలెపు సర్వేష్, చౌడం నాగేశ్వరరావు, ఆరిగెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 101 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గ్రామాలలో ఎర్రజెండాలు
### ఎగరవేసిన సిపిఐ నాయకులు
### జనవరి 18న ఖమ్మం నగరంలో
### బహిరంగ సభను
### విజయవంతం చేయండి
### పేద ప్రజల అండగా
### ఎర్ర జెండా పార్టీ సిపిఐ

**ఆళ్లపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ ఎర్రజెండా సిపిఐ పార్టీ అని అది నిరంతరం ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాలలో సిపిఐ జెండాలను ఎగరవేసి మండల కేంద్రంలో పది చోట్ల సిపిఐ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ నగరంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ పుట్టుక జరిగిందని ఆనాటి నుండే నేటి వరకు దేశ స్వతంత్రం కోసం



అనాగరిక ప్రజల అభ్యున్నతి కోసం దున్నే వాడికే భూమి కావాలని నినాదంతో పుకూలి రేట్లు పెంచాలని భూ సంస్కరణలు తీసుకురావాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ఆరోజు నుండే పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించామని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు కొనసాగించిందని వారన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణలో నిజాం నవాబుకు ప్రజలను పట్టిపీడిస్తున్నా సమయంలో చేస్తున్నా అరాచకాలను వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి సుమారు 4500 మంది ప్రాణ త్యాగాలు కోల్పోయిన కమ్యూనిస్టు పార్టీ చెక్కు చెదరకుండా మొండి ధైర్యంతో ఉద్యమాన్ని రగిలించి దొరలను దొరల గడీలను బద్దల కొట్టి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని వారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పార్టీ ప్రత్యక్ష ఆందోళనలో భాగంగా పాల్గొని అన్ని ప్రజా సంఘాలతో తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు అగ్రవాదన నిలిచి పోరాటాలు కొనసాగించిన చరిత్ర సిపిఐ ఎర్రజెండా పార్టీదేనని వారన్నారు. పూటకొక మాట చెబుతున్న రాజకీయ నాయకులు మాటలు ప్రజలను గారడి చేస్తున్నారని వారి మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ దేశంలో సిపిఐ పార్టీ అధికారంలో లేకున్నా 101సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీనని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సిద్ధాంతపరంగా నేటణణటికి కొనసాగుతూనే ఉందని రేపటి తరం కోసం పనిచేస్తూ ఆశాజీవిగా కమ్యూనిస్టు పోరాటం కొనసాగిస్తు ఉంటుందన్నారు. సిపిఐ పార్టీ 100సంవత్సరాల ముగింపు వేడుకలు జనవరి 18 వ తారీఖున ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరు జన సమీకరణ తరలి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు జిల్లా సమితి సభ్యుల గోగ్గల కృష్ణ మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మ మండల సహాయ కార్యదర్శి వజ్జపగడయ్య నరేడ్ల రాంబాబు వెంకటేశ్వర్లు మల్లేష్ పరమ ఇమానేయులు నవీన్ గణేష్ స్వరూప నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సర్పంచ్ లకు సన్మానం

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



తెలంగాణరాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారి చరిష్మా, భరోసా , ఖమ్మం పార్లమెంటుసభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి వ్యూహ చతురత, ప్రజాపాలన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచి ఉమ్మడి రేగళ్లలో గెలిచిన పెద్దతండ సర్పంచ్ లావుడియ పూర్ణ చందు లాల్, దుద్యతండ సర్పంచ్ బాణోత్ రమేష్, భావోజీ తండ సర్పంచ్ వ్యాకుడోత్ హతీరాం, హరియాతండ సర్పంచ్ గుగులోత్ బుజ్జి, చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీలను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణ్ణె శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకలను పరామర్శించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి నూకల యజ్ఞ నారాయణ ఇటీవల మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి కాంట్రాక్టర్ కాలనీలోని రంగారావు స్వగృహంలోని నారాయణ చిత్రపటానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.. నివాళులర్పించారు. రంగారావు తోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం, సానుభూతి తెలిపారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తల్లి కొట్టి తారమ్మ ఇటీవల మృతి చెందారు. లక్ష్మీదేవిపల్లిలోని కొట్టి స్వగృహంలో తారమ్మ చిత్రపటానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. కొట్టి తోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, నాయకులు సాదం రామకృష్ణారావు, మహీపతి రామలింగం, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సంబరంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య

**టేకులపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం ముత్యాలపాడు క్రాస్ రోడ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు భూక్యా కళావతి, మూడ్ విజయ ఇల్లు పూర్తి చేసుకున్న గృహప్రవేశానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని స్థానిక సర్పంచ్ పుల్ బంతి లబ్దిదారులతో రిబ్బను కట్ చేసి గృహప్రవేశం చేశారు కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు మండల అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్ ఇది గణేష్ మంగీలాల్ రవి శివ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్లే ఇవ్వాలి

**డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ డిమాండ్**

**టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు**

**కోరిన డీజేఎఫ్టీ**

**డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ ఎన్నిక**

**ఐఅండ్ పీఆర్ ఉన్నతాధికారులకు ఫోన్ లో వివరణ**

**కన్వీనర్‌గా కాంకూరి వెంకటేశ్వరరావు**

**కో కన్వీనర్లుగా వంశీ, అచ్చిరెడ్డి, వెంకటేశ్, కరుణాకర్ రెడ్డి**



ఖమ్మం ప్రభాతవార్త

డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) డిమాండ్ చేస్తోంది. అక్రిడిటేషన్ల విషయమై ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252ను సవరించి డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని డీజేఎఫ్ టీ కోరుతోంది. ఖమ్మంలోని వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టుల బృందం శుక్రవారం సమావేశం అయింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వాన్ని తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా నిలిచేందుకు హామీ ఇచ్చారు. ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడించారు. అక్రిడిటేషన్ల సమస్యను వివరించారు. రెండు రకాల కార్డుల విధానాన్ని తొలగించి, గతంలో ఇచ్చినట్టే అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, వర్కింగ్ జర్నలిస్టులను వేరు చేసేలా ఉన్న జీవో 252 ను వెంటనే సవరించాలని కోరారు. మొఫిసిల్, స్పోర్ట్స్, ఫీచర్స్ సినిమా, వెబ్, కల్చరల్, బిజినెస్ డెస్క్ లలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అండ్ కార్టూనిస్టులు అందరికీ గతంలో లాగే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డీజేఎఫ్ టీ కోరింది. శనివారం నుంచి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు.

**డీజేఎఫ్ టీ కన్వీనర్‌గా వెంకటేశ్వరరావు**

డీజేఎఫ్ టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కాంకూరి వెంకటేశ్వరరావు ( ఆంధ్రజ్యోతి), కో కన్వీనర్లుగా కేతిరెడ్డి అచ్చిరెడ్డి (సాక్షి ), వంశీ ( ఆంధ్రప్రభ),మర్రి వెంకటేశ్ (వార్త) శాబాదు కరుణాకర్ రెడ్డి (నవతెలంగాణ) ఎన్నికయ్యారు.




## పసుపులేటి నాసరయ్యకు సన్మానం చేసిన పొదిలా

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 26(ప్రభాత వార్త)



ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన పసుపులేటి నాసరయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియచేసి శాలువతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పొదిల రవికుమార్.. ఈ సందర్భంగా పొదిల రవికుమార్ మాట్లాడుతూ రానున్న కాలంలో గ్రామంలో మరింత అభివృద్ధిని చేకూర్చి ఆదర్శంగా నిలవాలని కోరారు.. చాలా ప్రతిష్టాత్మక గెలుపును అందించిన సువర్ణాపురం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం బిషప్ హౌస్‌లో క్రిస్మస్ ఆత్మీయ విందు

**పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు.**

**క్రిస్మస్ శుభ సందేశాన్ని అందించిన మేత్రాసన పీఠాధిపతి డాక్టర్ బిషప్ సగిలి ప్రకాష్.**

**రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి తరపున పాల్గొన్న తంబుర దయాకర్ రెడ్డి.**



ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:

ఖమ్మం బిషప్ హౌస్ లో జిల్లాలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆర్ సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ జూబిలీ క్రిస్మస్ సందర్భంగా ఆత్మీయ విందును అందించి అధికారులను, ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కతోలిక బిషప్ హౌస్ నందు క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి క్రిస్మస్ కేక్ కట్ చేసి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ క్రిస్మస్ ప్రేమ సందేశాన్ని అందించారు .,రెండు ఉమ్మడి జిల్లాలలో సంఘము ద్వారా చేయుచున్న సేవలను వివరించి, ప్రజలకి సేవ చేయటం ఎంతో ధన్య జీవితం అని, ప్రజాక్షేత్రంలో సేవ చేయుచున్న ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు సేవలను ప్రశంసిస్తూ పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్ వీరిని సన్మానం చేశారు .ఏసుక్రీస్తు పర్వదినం సర్వమానవాళికి ప్రేమ సేవ చేయాలని నేర్పిస్తుందని సందేశం ఇచ్చారు. అలాంటి సేవ పరోక్షంగా చేసే ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి వారిని సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బిషప్ సగిలి ప్రకాష్ పేర్కొన్నారు. ముందుగా కోశాధికారి రెవరెండ్ ఫాదర్ ఐజక్ ఆహ్వానం పలికినారు. బిషప్ సెక్రెటరీ ఫాదర్ విజయ్, బైబిల్ వాక్యం లను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టీ . శౌరి, ఫాదర్.బి. జయరాజు , ఫాదర్ జోన్నిస్ , ఫాదర్ లు, సిస్టర్ లు,సెమినరీ ఫాదర్ లు లేటీ సంఘ పెద్దలు.ఎం .ప్రసాద్, సల్మాన్ రాజు, కె. ప్రసాద్, కొమ్ము ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ గేయాలను ఫాదర్ జి సురేష్ నిర్వహణలో ఖమ్మం నార్త్ ప్యారిస్ వారు అలరించినారు. ఉమ్మడిగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు , శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం అడిషనల్ సి పి.రామానుజం ,సూర్యాపేట అడిషనల్ ఎస్పి, జనార్దన్ రెడ్డి. ఏదిలాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మం మున్సిపల్ మేనేజర్ జి శ్రీనివాసరావు . విద్యుత్ శాఖ డీఈ టెక్నికల్ సిహెచ్ బాబురావు, విద్యుత్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరావు. ఐఓబి బ్యాంక్ మేనేజర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం

ఖమ్మం వైద్య విభాగం డిసెంబర్ 26 (ప్రభాతవార్త)



తల సేమియా వ్యాధి పిల్లల కోసం రక్తదానం నిర్వహించారు. శుక్రవారం హెల్పింగ్ హార్ట్స్ ఫర్ ది పీపుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ పారా ఉదయ్ కుమార్ జన్మదిన సందర్భంగా వైరా రోడ్ రుత్విక లో తల సేమియా పిల్లలకు రక్తదానం చేయడం జరిగినది సంకల్ప సేవా సంస్థ ద్వారా రక్తదానం చేయడం జరిగినది 30 మంది రక్తదానం చేశారు ప్రతి సంవత్సరం ఏదో రూపంలో లేదా స్వచ్ఛంద సంస్థల ద్వారా రక్తం ఇవ్వడం జరుగుతుంది అన్నదాన కార్యక్రమంలో మరియు ఈ కార్యక్రమంలో కొత్త రాజారాం పార సాయికిరణ్ పోతగాని రమణ కుమార్ రాజేషు సురేషు శిరిడి నగేష్ శివ పృధ్వి టీం రఫీ టీం మనోజ్ టీం రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి

**వి వి పాలెం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ**

**ఫుట్బాల్ క్రీడాకారినికి రూ.22,000 ఆర్థిక సహాయం**

ఖమ్మం అర్బన్,డిసెంబర్27(ప్రభాత వార్త)

యువత క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలనివి వి పాలెం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ అన్నారు. వి వి పాలెం నుండి తెలంగాణ అండర్19 ఫుట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపికైన మారికంటి కిరణ్మయి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి మణిపూర్ వెళ్లనుండగా, ఆమెకు రూ. 22000 సర్పంచ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు జంగాల శ్రీనివాస్, కిలారి వెంకట రమణ, పరిటాల ముత్తయ్య, బనోత్ కిశోర్, మూడుశంకర్ ఇతర నాయకులు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం ద్వారా కిరణ్మయి మణిపూర్‌లో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొనగలుగుతుందని పెద్దలు తెలిపారు. భాగంగా పుల్లకందం పురుషోత్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 22 మంది క్రీడాకారులకు ఫుట్‌బాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లను అన్నం శ్రీనివాస్ గారు, పుల్లకందం సత్య నారాయణ మూర్తి, మైలవరపు నాగేశ్వరరావు క్రీడాకారులకు అందజేశారు. ఫుట్‌బాల్ కోచ్ కల్యాణపు ఆదర్శ్ గారు, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు కిలారి సాయిరాం, గోపిచంద్, వీరబాబు, కోటి తదితరులు మరియు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ఖమ్మం ట్రంకు రోడ్లో గల గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిపారు. స్కంద షష్టి తిధిని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద మంత్రాలతో కళ్యాణకత్రును కన్నుల పండుగ నిర్వహించారు అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ దాములూరి కృష్ణశర్మలు కళ్యాణ కార్యక్రమాన్ని పూజలను జరిపారు

# సిపిఐ పార్టీ మరో వందేళ్లు ప్రజలతో మమేకమే

– దేశంపై మతోన్మాద భూతాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు

– సీపీఐ పోరాటాలతోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రం

– సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 26:** అశ్వాపురం మండలం లో



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.సిపిఐ అరుణ పతాకాన్ని మొండికుంట లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మండల కార్యాలయం నందు సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషలిజం1925 డిసెంబర్ 26 పుట్టిన సిపిఐఎన్నో సమరాలు,మరెన్నో త్యాగాలు చేసిందని,నాటి నుండి నేటి వరకుఅమరవీరుల అరుణ రక్తపుధార సాక్షి గా ఎరుపెక్కిన ఎర్రజెండా100 ఏళ్లుగా రెపరేపలాడుతూనే ఉందని,స్వాతంత్ర్యోద్యమంలో పలువురు విప్లవకారులు, దేశభక్తులు కమ్యూనిజం స్థాపన లక్ష్యంగా కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించారన్నారు.ఆ రోజునే పార్టీ ఆవిర్భావ



దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు.దేశంలో మతోన్మాద భూతాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదేనని,సంపూర్ణ స్వాతంత్యం ఎర్రజెండా వల్లే సాధ్యమయ్యిందని,ప్రజా సమస్యలపై కేంద్ర,రాష్ట్ర పాలకుల పై ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలను నిర్వహించి అగ్రభాగాన నిలిచిందన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగించి, నైజం రాజరిక వవస్థను నిర్మూలించడంతో పాటు పది లక్షల హెక్టార్లలో భూమిలేని పేదలకు పంపిణి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు.నేడు పాలకులు అవలంభిస్తున్న ప్రజా వతిరేక విధానాలపైనా అమర వీరుల స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలను,భారత కమ్యూనిస్టు పార్టీ ని మరింత బలోపేతం చేయటానికి ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలన్నారు.ఈ వందేళ్లే మరో వందేళ్ల ప్రజలతో కమ్యూనిస్టు పార్టీ మమేకమై వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, కొల్లు ఆశ కుమారి,సిపిఐ మండల నాయకులు,మేలపుర సురేందర్ రెడ్డి,కొండపర్తి ప్రసాద్,రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, పగిడిపల్లి స్వరూప జంపయ్య, అక్కినపల్లి నాగేంద్రబాబు, సబ్కా అజయ్,కంచర్ల రవి,తెల్లం నాగేంద్ర,బండ్ల సీతమ్మ,బండ్ల తిరుపతయ్య,తెల్లం వెంకటరమణ,కల్లూరి నరసింహారావు,మల్లపోయిన లింగయ్య,ఇరుగు శ్రీకాంత్, కమటం అంజయ్య, కమటం వీరన్న, దండి నాగేశ్వరరావు, బోలుకొండ వేణు,సర్వ కృష్ణ, మంగళగిరి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎర్రజెండా

– ఖమ్మంలో 18న జరిగే సీపీఐ సభను విజయవంతం చేయాలి

– మణుగూరులో సిపిఐ ఆవిర్భావ దినోత్సవంలో

సిపిఐ రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:**



నిరుపేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని, అన్ని సమస్యల పైన పేదల పక్షాన పోరాటాలను నిర్వహిస్తూనే ఉంటుందని సిపిఐ రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో సిపిఐ పార్టీ 101 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ నగరంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో అధికారంలోకి లేకున్నా 101 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీ ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ అని, పార్టీ పెట్టి అధికారం లేకపోతే ఎమ్మెల్యేలు ఉన్న పార్టీని నడిపే స్థితిలో బూర్జువా పార్టీలో నిలబడలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు



సందర్భంగా వజనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున మీటింగ్ నిర్వహించనున్నామని దీనికి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరు జన సమీకరణ తరలించి సభను విజయవంతంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్షీ ్మకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్షీ ్మనారాయణ, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్. బ్రాంచ్ కార్యదర్శి వై రామ్ గోపాల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు ఎడారి రమేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్షురాలు బోలగాన్ని సమ్మక్క, నాయకులు కొడిమెల్ల సుజాత , దుబ్బాక ప్రమీల, సర్పంచ్ చీడం ఉషారాణి, ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, వజ్రా వెంకటేశ్వర్లు, వేర్పుల నరేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మంగి వీరయ్య, ఎస్కే సర్వర్, మంద కోటేశ్వరరావు,అదెర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, కోల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ముసునూరి చంద్రరావు, కమతాల కోటయ్య, తేనీటి నారాయణ, ఏఐటీయూసీ నాయకులు సాయి ప్రకాశ్, దాటల సందీప్, యాకూబ్,లింగస్వామి,ఆఫీస్ బేరర్స్ , మరియు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు పూర్తిచేయాలి

– వ్యాపారస్తుల రాస్తారోకో

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 26:** అశ్వాపురం మండల



కేంద్రంలోని రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని, తవ్వి వదిలేసిన రోడ్డుపై వాహనాల రద్దీ తో వస్తున్న దుమ్ము ధూళితో చాలా ఇబ్బందులు వడుతున్నామని, అనారోగ్యాలకు కూడా గురవుతున్నామని ఆవేదనతో ప్రధాన రహదారి ప్రక్కన వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులు,చిరువ్యాపారులు ప్రధాన సెంటర్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ రాస్తారోకో తో భారీగా ట్రాఫిక్ జామ్ కావటంతో స్థానిక ఎస్సై రాజేష్ వ్యాపారస్తులతో మాట్లాడి రాస్తారోకో ను విరమింపచేశారు.

# నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 26:** కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎడమకంటి రోసిరెడ్డి గత రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందాగా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదే కేశవరెడ్డి,మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నర్సిరావు బచ్చు రమణ,ఆవుల రవి భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు,




# నమ్మక ద్రోహం చేసిన కాంగ్రెస్

– సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 26:**



సార్వత్రిక ఎన్నికలలో, ఎంపీ ఎన్నికలలో మా మద్దతు తో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మా పార్టీకి నమ్మక ద్రోహం చేసిందని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఆరోపించారు.మండల పార్టీ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తమ పార్టీ తో స్నేహం ఉంటుందని నమ్మబలికి విత్ డ్రా సమయం పూర్తయ్యేవరకు కూడా పొత్తుల విషయం తేల్చకుండా స్థానిక పార్టీ గ్రూప్ లను సాకుగా చూపి సిపిఐ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నచోట వారి అభ్యర్థులను నిలబెట్టిందన్నారు.ఈ వ్యవహారంపై ఆగ్రహంతో మా పార్టీ శ్రేణులు పరోక్షంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు వారి మద్దతునిచ్చారన్నారు.ఇంత నమ్మక ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ తో ఇక తెగతెంపులేనని,భవిష్యత్తు లో మాకు కలిసొచ్చే పార్టీలతో మా ప్రయాణం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ఎయిటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లిఖార్జున్, పగిడిపల్లి జంపయ్య,తెల్లం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో అకౌంట్లో డబ్బులు పడాలి

– సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సాంబశివరావు

**మణుగూరు, ప్రభాతవార్త డిసెంబర్ 26:**

రైతుకు సకాలంలో ఎకౌంట్లో డబ్బులు పడాలని, పడిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. అయన శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మడి నరసింహారావు అధ్యక్షతన జరిగిన మణుగూరు మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో సుమారు నాలుగైదు వేల మంది రైతులు ఉన్నారని. ధాన్యం. పత్తి ప్రధానమైన పంటలుగా రైతులు పండిస్తున్నారని పట్టు పండించిన రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తూ వారికి సకాలంలో డబ్బులు జమ చేయట్లేదని అందుకు రైతులు నానా పడుతూ రైతు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం సబ్సిడీ డబ్బులు కూడా కొంతమంది దళారులు రైతులు మోసం చేస్తూ వారి అకౌంట్లో నుంచి డ్రా చేపించుకుంటున్నారని,ప్రభ్జుత్వం ఇవ్వాల్సిన గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వాలు ఇవ్వటంలో పూర్తివైపున చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కొడిశాల రాములు . పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న. కుంజరాజు. గుండి భీమయ్య. ఆర్ శీను. పల్లపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఓడినా ప్రజల వెంటే ఉంటా..

**- సమస్యలపై రాజీలేని పోరాటం**

**- సువర్ణపాక సత్యనారాయణ**

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిలక్ నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన సువర్ణపాక సత్యనారాయణ తనకు ఓటు వేసిన ప్రజలకు, మద్దతుగా నిలిచిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. మాట తప్పను ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు, పంచాయతీ ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్ అండ్ పిసి వేధింపులపై తిలక్ నగర్ జిపి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సింగరేణి సంస్థకు చెందిన ఎస్ అండ్ పిసి సిబ్బందిని గ్రామ పొలిమేరల్లోకి రాకుండా ముందుండి అడ్డుకుంటానని ఆయన హెచ్చరించారు. ప్రజా పక్షమే నా బాట ఓటమి తనను కృంగదీయలేదని, బాధ్యతాయుతమైన పౌరుడిగా, టీఆర్ఎస్ నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు , గ్రామపంచాయతీకి చెందిన పెద్దమనుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అధికారులకు ఆదేశం**

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



కాశీ నగరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను అసైన్మెంట్ భూమి పట్టాల సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండల అధికారులకు సూచించారు శుక్రవారం కాశీనగరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీలోనున్న ప్రజలు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే కు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందించారు ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అసైన్మెంట్ భూముల్లో సాగు చేసుకుంటూ జీవిస్తున్న ప్రజలకు పట్టాలు అందేలా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు అలాగే వివిధ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ పలువురు గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన గడ్డపై మమకారంతో.. సత్యనారాయణ ఆసుపత్రికి రూ.8లక్షల వితరణ

చర్ల, డిసెంబర్ 26,( ప్రబాతవార్త ):





పుట్టన గడ్డపై ఉన్నమమకారంతో అమెరికాలో స్థిరపడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాసరాజు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి (పి హెచ్ సి )కు అవసరమైన సామాగ్రి తో పాటు విశ్రాంత హాల్ అభివృద్ధి 8లక్షలు రూపాయలను వెచ్చించారు. ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన కార్యక్రమాని విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. విదేశంలో ఉంటూ జన్మభూమికి సేవలందించే కార్యక్రమానికి పూనుకున్న అల్లూరి శ్రీనివాసరాజు ఆయన కుటుంబ సభ్యులు ఎంతో ఆదర్శనీయులు అని కొనియాడారు. ప్రజా సేవ చేయడం ద్వారానే జీవితానికి స్వార్థకత అన్నారు. అల్లూరి శ్రీనివాసరాజు మాట్లాడుతూ మనకి సమాజం ఎంతో ఇచ్చిందని ఆ సమాజానికి మనం ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే జీవితానికి అర్థమన్నారు. సొంత గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పాత్రుడును కావడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. కుటుంబ సభ్యులు మందపాటి సుభద్రాయమ్మ అల్లూరి సుభద్ర డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ శ్రీధర్డాక్టర్ చైతన్య మాజీ సొసైటీ చైర్మన్ మందపాటి అచ్యుత శ్రీనివాసరాజు డాక్టర్ నగేష్ భూపతి రాజు శ్రీరామరాజు పెనుమత్స సీతాపతి రాజు స్థానిక పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనునిత్యం పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** అనునిత్యం పేదల ప్రక్షాళన పోరాడేది కమ్యూనిస్టులే అని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు పోతుకుంట సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెవి రావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వరరావు లడ్డ లు అన్నారు. బూర్గంపహాడ్ మండలం సమితి సిపిఐ ఆధ్వర్యంలో ఉప్పుసాక, టేకుల చెరువు ,ఎంపీ బంజర, ముసలమడుగు ,నకిర పేట ,అన్ని శాఖల్లో సిపిఐ పతాకంలో ఎగురవేశారు. ఈ సందర్భంగా సారపాక సిపిఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సీనియర్ కామ్రేడ్స్ ని సన్మానం చేశారు . ఈ సమావేశమునకు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ శుక్రవారం 100 వ సంతాలు పూర్తి చేసుకుని 101 వ వసంతం లోకి అడుగుపెట్టిందని అన్నారు. 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో ఆవిర్భవించిన .సీపీఐ పురిటిలోనే ఎన్నో నిర్బంధాలు, నిషేధాలు, కుట్ర కేసులు ఎదుర్కొంది, దేశ సమైక్యత సమగ్రత పరిరక్షణకు ఎందరో కామ్రేడ్లు తమ ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. వారందరి త్యాగ ఫలితమే కమ్యునిస్టు పార్టీ ఎటువంటి అధికారం లేకపోయినా దేశంలో పీడితుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాట పటిమ తో ముందుకు దూసుకు పోతుందని పేర్కొన్నారు. నేటి వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ఆర్థిక అరాచక శక్తులు చట్టసభల్లో అడుగుపెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా ధనవంతులను మరింత ధనవంతులు గా తయారుచేస్తున్న తరుణంలో, ఎన్నో పార్టీలు అధికారం చెలాయించి పదేళ్ల అధికారానికి దూరమైతే కనుమరుగై పోయిన. ఈ దేశంలోసబ్బండ వర్గాల ఆశాజ్యోతి గా నిలబడుతూన్న భారత కమ్యునిస్టు పార్టీ కి, సమున్నతంగా పార్టీ నీ జెండాను భవిష్యత్ తరాలకు అందించటానికి కృషి చేస్తున్న కామ్రేడ్స్ అందరికీ రెడ్ సెల్యూట్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, సిపిఐ సీనియర్ నాయకులు నల్లజాల సత్యనారాయణ, మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, మల్సూర్ ,శంకర్ రెడ్డి ,సుబ్బారెడ్డి ,వెంకటేష్ రెడ్డి, గాదేశీను, ఎండి సాజిదూ, భాస్కర్ నగర్ శాఖ కార్యదర్శి వంకాయలపాటి నాగేశ్వరావు ,మేజర్ గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యురాలు భూక్య హైమావతి, శ్రీరాంపురం ఎస్టీ కాలనీ శాఖ కార్యదర్శి రాజేష్ ,జగ్గయ్య, సీతారామయ్య ,బాబురావు, బసప్ప క్యాంప్ సిపిఐ నాయకులు వహీద్, సారపాక యూత్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం

ఇల్లందు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలంలో ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు గ్రామ పంచాయితికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిధారులు మూడు విజయ, భుక్యా కళావతి ల గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పలు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్, స్థానిక సర్పంచ్ భుక్యా పూల్ బంతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భుక్యా దేవా నాయక్, నాయకులు ఇది గణేష్, భుక్యా రవి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శివలాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తేగడ వీరభద్రుని ఆలయంలో విశేష పూజలు

చర్ల, డిసెంబర్ 26,(ప్రభాతవార్త):



ధనుర్మాసం షష్టి సందర్భంగా తేగడలో వీరభద్రుని ఆలయంలో విశేషంగా పూజలు జరిగాయి. మహా గణపతి పూజ గరికతో అష్టోత్తరం సుబ్రహ్మణ్య అష్టోత్తర పూజ నాగ బంధ అష్టోత్తర పూజ వీరేశ్వర స్వామి కి లఘు న్యాస పూర్వక రుద్రాభిషేకం శివ అష్టోత్తర పూజలు రాహు కేతు దోష నివారణ హోమం సుబ్రహ్మణ్య హోమం రుద్ర హోమాలు జరిగాయి. తేగడ శివాలయ నిర్వాహుల కోరిక మేరకు ముందుకు వచ్చిన దాత దంపతులు శ్రీమాన్ మీసాల శ్రీనివాస్ (టైలర్) గాయత్రీ కుమారుడు చక్రవర్తి శనివారంఈ దేవాలయానికి విచ్చేసి మహా ప్రసాదం బాల భోగం పులిహోర ప్రసాదం భక్తులకు అందజేసారు. ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భాను ప్రకాష్ వైదిక హోమ క్రియ చేసి దాతలకు దశ శాంతి ఆశీస్సులు అంద జేశారు. అదే విధంగా మాసంలో నాలుగు సోమవారాల పాటు మాస శివరాత్రి పూర్ణిమ రోజుల్లో రాత్రి సమయంలో 7గంటల నుండి శివ కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని తెలిపారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన పాతగంగారం సర్పంచ్

దమ్మపేట, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణను



పాతగంగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోడె చైతన్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకొని పంచాయతీ పరిధిలోని ఎర్రగుంపు వలస ఆదివాసీ గ్రామానికి త్రాగునీరు, కరెంట్, రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదే విధంగా పాతగంగారం నుండి వాగొడ్డుగూడెం గుంపుకు మధ్యన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారె సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):

జనవరి 18న ఖమ్మంలో జరిగే శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కమిటీ కోరింది. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత శతాబ్ది కాలంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను, పోరాటాలను చేస్తూ



ఎటువంటి అధికారం లేకపోయినా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకు సాగుతూ వస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీని అని అన్నారు. భారత స్వాతంత్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించి తమ్మదెన ముద్రను ఏర్పరచుకొన్న ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందన్నారు. భారతదేశ చరిత్రలో ఏ పార్టీకి లేని ఈ వందేళ్ళ చరిత్ర ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈ వంద ఏళ్ల చరిత్ర అని అన్నారు. శతజయంతి ఉత్సవాలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల జనవరి 18కి పార్టీ శ్రేణులు నిర్ణయించాయని ఈ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ శ్రేణులలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ఇంచార్జ్ గన్నిన రామకృష్ణ, నూకవరపుఠు విజయ్‌కాంత్, చిన్నారావు, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటికి మున్నూరుకాపు సంఘం ఘన నివాళి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో వంగవీటి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు వంగవీటి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కట్టా శ్రీనివాసరావు, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి

దమ్మపేట, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ వర్ధంతిని శుక్రవారం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి మన్మోహన్ సింగ్ బలమైన పునాదులు వేసిన గొప్ప నాయకుడని ఆయన ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో దేశం వేగంగా అభివృద్ధి సాధించిందని అన్నారు. నిరాడంబరమైన జీవితం, నిష్కలమైన రాజకీయాలు, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన మహనీయుడు అని ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సూదనపు కోటయ్య

### ఉపాధ్యక్షులుగా అజ్మీర రమేష్ ఎన్నిక

### అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సూదనపు కోటయ్య, ఉపాధ్యక్షులుగా అజ్మీర రమేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సమావేశమై నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా కోటయ్య, ఉపాధ్యక్షులుగా రమేష్ ను ఏక గ్రీవంగా ఎన్నిక చేశారు. వారి ఇరువురిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, దొడ్డిగర్ల సుందరం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యేపురం సర్పంచ్ అజ్మీర ద్వాలీ, అజ్మీర చిన్న, అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు, భూక్య సీతారాములు, ఏనూటి శ్రీను, గుడివాడ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గండు సాగర్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా పార్టీ అభివృద్ధికి, ఎన్నికల్లో విజయ సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అధ్యక్షులుగా ఎన్నికైన సూదనపు కోటయ్య, అజ్మీర రమేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చైర్మన్ నరాల శ్రీనివాసరావు, మద్దాల నాగేశ్వరరావు, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, కోరసిక రామకృష్ణ, రాంబాబు, పసుపులేటి ఫణీంద్ర, తిరునాటి సంజరు, వనమాల గోపాలకృష్ణ, పాల్గొన్నారు.






## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం

దమ్మపేట రూరల్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ 101 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ యార్లగడ్డ ఈశ్వరరావు జెండాను ఎగరవేశారు.



సందర్భంగా యార్లగడ్డ ఈశ్వరరావు, మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న నాగపూర్ పట్టణంలో ఆవిర్భవించిందన్నారు. నాటినుండి నేటి వరకు నిరంతరం బడుగు, బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల కోసం నిరంతరం పోరాటాలను చేపడుతుందన్నారు. అదేవిధంగా అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వంలో పార్టీ నుంచి 56 మంది శాసనసభ్యులతో ప్రాతినిధ్యం వహించి కూడు, గూడు, గుడ్డ, దున్నే వాడికి భూమి కావాలని, కార్మికులకు పనికి తగ్గట్టు వేతనంతో పాటు 8 గంటలు రోజు పని ఉండాలని, బ్యాంకులను జాతీయం చేయాలని ఉద్యమాలు చేపట్టారన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో మండలంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా తోడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కుకలకుంట సత్యనారాయణ, యార్లగడ్డ మణికంఠ, బత్తుల సాయి, దొంగ లక్ష్మీనారాయణ, ఉమాకాంత్, నల్ల ప్రసాద్, జల్లిపల్లి ప్రసాద్, జాన్ బి, నక్క నాగమణి, కృష్ణవేణి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు పూసుకుంటలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట రూరల్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## సర్పంచ్ ,ఉప సర్పంచ్లను సన్మానించిన ఆటో యూనియన్

దమ్మపేట రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :

నూతనంగా బాధ్యతలను చేపట్టిన సర్పంచ్, పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసులను దమ్మపేట భారత్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సుంకు రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ కు ప్రత్యేక స్థలం కేటాయించాలని సర్పంచ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గట్ల కుమారస్వామి, హరి, తోట చెన్నారావు, గణపతి, శ్రీరామ్ మూర్తి, పండూరి ప్రసాద్, ఎడవల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు.

ఏన్కూరు,డిసెంబర్ 26, ప్రభాతవార్త :

మున్నూరు కాపు ముద్దుబిడ్డ..బెజవాడ బొబ్బిలి..స్వర్గీయ వంగవీటి మోహ న రంగా వర్ధంతి వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి మున్నూరు కాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ..వంగ వీ టి మోహన రంగా సేవలను గుర్తుచేస్తూ ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాల ను కొనియాడారు.ప్రజల హక్కుల కోసం..అణగారిన వర్గాల ఆత్మగౌరం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు..రాజకీయాలలో విలువలు..ధైర్యం..నిబద్ధతల కు ప్రతీకగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని అన్నారు.రం గా ఏ కులానికో చెందిన వ్యక్తి కాదని..ఆయనే అన్ని కులాల ఆరాధ్య దైవం.. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఆయన..పేదలకు ఇళ్ల పట్టా లు అందించేందుకు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష సమయంలో అమాను షంగా హత్యకు గురయ్యారని..అని ఆయన సేవలు ప్రజల గుండెల్లో శాశ్వత ముగా నిలిచిపోయాయి అని తెలిపారు.పేద..బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి..దివంగత మహానేత వంగవీటి మోహన్ రంగ అని కొనియాడారు.రా ష్ట్ర వ్యాప్తంగా సుమారు రెండు లక్షల పైగా విగ్రహాలు ఉండటం ఒక్క వంగవీ టి మోహన్ రంగాకే సాధ్యమైందని..ఆయన ఆశయాలు ఎప్పటికీ తమ గుం డెల్లో పదిలంగా ఉంటాయని అన్నారు.వంగవీటి మోహన రంగా ఆశయాల ను గుర్తు చేసుకుంటూ..ఆయన ఆశయాలకు కట్టుబడి పని చేయాలని ము న్నూరు కాపు కుటుంబ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల కేంద్రం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కా పు మండల నాయకులు..వంగవీటి మోహన రంగా అభిమానులు,తదితరు లు పాల్గొన్నారు.



## పంచాయతీల్లో నవతరంగ్రామాల పాలనలో విద్యావంతులునిజాయితీల గ్రూప్ రేఖలు మారేనా!

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీలో ఎన్నికల్లో మండలంలోని పలు పంచాయతీల్లో నవతరం యువతీ యువకులు ప్రజల ఆశీస్సులతో సర్పంచి పదవులకు ఎన్నికయ్యారు. విద్యావంతులైన యువకుల సర్పంచుల పాలనలో పంచాయితీగా రూపు రేఖలు మారనున్నాయి.ప్రజా సేవ, గ్రామాల అభివృద్ధే గా పలువురు ఉన్నత విద్యావంతులు ఇటీవల జరిగిన సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా నిలిచి రు. చదువుల్లో రాణించిన వారు రాజకీయ పరీక్షల్లో ఆశీస్సులతో గ్రామ పంచాయతీ ప్రథమ పౌరులుగా తలు చేపట్టారు. ఈ నెల 17న ఖమ్మం జిల్లాలో జరిగి. 5 విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సింగరేణి మండలంలో 41 గ్రామ పంచాయతీల్లో చాలా చోట్ల యితీ పాలకవర్గాలు ఉన్నత చదువులు చదివిన వంతుల చేతుల్లోకి వెళ్లాయి. మేజర్ కారేపల్లి పంచాయితీకి చెందిన వీర ప్రతాప్ టోనీ ఎంబీఏ పూర్తి చేసి సర్పంచిగా ఎన్నికై మాట్లాడుతూఅభివృద్ధి కోసం ముందుకొచ్చా..పీజీ చదివాను. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్కి పోటీ చేసి గెలిచా. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన పాలన అందిస్తా. పంచాయతీకి వచ్చే ఫండ్స్ను సద్వినియోగం చేస్తూ మౌలిక వసతులు కల్పించేందుకు ప్రయార్టీ ఇస్తా. పల్లె పాలనలో మార్పు తీసుకొస్తా. అని తెలిపారు. ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ గుగులోతు వరలక్ష్మి త్రి ఎంఎస్సీ బీఈడీ చదివి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత మాట్లాడుతూమౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటుసర్పంచ్గా ఎన్నిక కావటం



సంతోషంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తా. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తా. విద్యావంతులు సర్పంచ్గా ఉంటే ఏ విధంగా మార్పు ఉంటుందో చూపిస్తా. అని పేర్కొన్నారు.ఈసారి చాలామంది చులు మొదటిసారి గెలిచి ఉన్నత భావాలతోవారిలో అప్పాయి గూడెం నుండి 1.దండు ప్రవీణ్ (బీటెక్ మెకానికల్), 2.గాదెపాడు.. భూక్య రంజిత్ కుమార్ (ఎం టెక్, బిఈడి), 3.గంగారంతండా... నునావత్ కిరణ్ కుమార్ (ఇంటర్), 4.మాదారం.. అజ్మీర ఉమారాణి (బిఏ. బిఈడి), 5.నానునగర్ తండా.. మాలోత్ విజయ కుమారి (బిఈడి, డిఈడి), 6.పోలంపల్లి.. ధరావత్ హేమలత (ఎంబీఏ, ఎల్ఎల్బీ), ,7.టేకులగూడెం.. గుమ్మడి సందీప్ (ఎంఏ.బిఈడి), 8తొడిదలగూడెం..బానోత్ ప్రియాంక (బీఎస్సీ. బీఈడీ), వీరితో పాటు ఇంకొంత మంది టెన్త్ ఆపై చదువులు చదివిన వారు సర్పంచులుగా ఎన్నికయ్యారు. విద్యావంతుల పంచాయతీల పాలనలో గ్రామాల అభివృద్ధి జరుగుతాయని ఆశిద్దాం.

## పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

గ్రామాల్లో నిర్వహించే పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గిద్ద వారి గూడెం సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి మండలం గిద్ద వారి గూడెం గ్రామపంచాయతీలో పశువైద్య సిబ్బంది పశువులకు నట్టన నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు, పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేగల ఉపేందర్ వెటర్నరీ డాక్టర్ గోసి వంశీకృష్ణ వెటర్నరీ అసిస్టెంట్ వి ఏ ఎస్ ఇందిర పల్లెపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసు బోధనలు అందరికీ మార్గదర్శకం

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఏసు బోధనలు అందరికీ మార్గదర్శకమని బ్రదర్ ఏం రాజేష్ అన్నారు. మండల పరిధిలోని కొత్త తండా గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూయేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని. కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచం లోని క్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది. కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు. పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం ఏలియా పాస్టర్ సత్యపాల్ పాస్టర్ సైమన్ పాస్టర్ వెస్లీ పాస్టర్ బెన్నీ కొత్త తండ సర్పంచ్ మంగీలాల్ తాళ్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు








## వైరాలో నూతనంగా ప్రారంభించిన గాయత్రి బ్యాంక్ సేవలు

వైరా టౌన్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)

గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలు పారదర్శకంగా విస్తరిస్తున్నట్లు గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస, మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీకృష్ణ, అయ్యప్ప దేవస్థానం చైర్మన్



కొప్పురావూరు వెంకటకృష్ణ,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు తెలిపారు. వైరాలో ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 70వ శాఖను వారు శుక్రవారంవ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన బ్యాంకు ప్రస్తుతం మల్టీ స్టేట్ బ్యాంకుగా 3,870 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 69 బ్రాంచీలతో రోజురోజుకీ అభివృద్ధి చెందుతుందన్నారు. వైరా ప్రజలందరూ బ్యాంకు సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమ ంలో బ్యాంకు రీజినల్ హెడ్ కోటా శ్రీనివాసులు, బ్రాంచ్ హెడ్ షేక్ రహమతుల్లా, బ్యాంక్ సిబ్బంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవులు కాదు సేవ మార్గమే చిరకాలంవైరా ఎమ్మెల్యే

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

పదవులు అనేది శాశ్వతం కాదని సేవా మార్గమే చిరకాలం ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన క్రిస్మస్ ప్రేమ విందు వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ప్రజాభీష్టం అనుగుణంగా ఎన్నికల్లో నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా చేశారని ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు పాటుపడతానన్నారు. పాస్టర్ ఫెలోషిప్ అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ స్థలం మార్చి నెలాఖరు వరకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పాస్టర్స్ తన్నీరు మధుసూదన్ కుమార్ జి ప్రేమ్ కుమార్ విలియం కేరి జాన్ ప్రకాష్ జేమ్స్ చాకో బాలరాజు జాన్ ప్రకాష్ బాబురావు ప్రసాద్ బాలకృష్ణ అఖిల్. కాంగ్రెస్ పార్టీ నేతలు సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరోలాల్ పగడాల మంజుల భానోత్ దేవల నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు బానోత్ రామ్మూర్తి నర్సింగ్ శ్రీనివాసరావు ఎండి యాకూబలి షేక్ షఫీ వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన షిరిడి ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

**- హాజరైన పూజలు చేసిన డాక్టర్ మట్టా....**




**సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఏం సూర్ మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం 29వ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా స్వామివారికి ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం మహా అన్న ప్రసాదాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ వార్షికోత్సవం వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి టు విజయవాడ ప్రధాన రహదారి పక్కనే మర్లపాడు గ్రామంలోఈ షిరిడి సాయిబాబా దేవాలయం ఉండటం వల్ల ఆంధ్ర రాష్ట్రం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏలూరు చిన్నారులచే నృత్య కళ ప్రదర్శన నిర్వహించగా భక్తులు తిలకించారు. దేవాలయం వద్ద ఎస్సై కవిత సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని సిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ ప్లాంట్ ను డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లాపార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## "వందనపు" ఇంట శ్రీనివాస కళ్యాణం...

**- హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా...**

**సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి నందు వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, ఆలయ పర్యవేక్షకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ ల సారథ్యంలో ధనుర్మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇంటింటా శ్రీనివాస కళ్యాణం కార్యక్రమంలో భాగంగా శుక్రవారంహనుమాన్ నగర్ లోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ గృహంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి ఉదయ్ కుమార్ ఆచార్యులు కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీమాన్ ప్రతాపం గిరిధరాచార్యుల బ్రహ్మత్వంలో శ్రీనివాస కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు మల్లికార్జున శర్మ సంకీర్తనతో భక్తులు పరవశం చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుమట్టా దయానంద్ విజయకుమార్ కుమార్, ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, వందనపు మురళీకృష్ణ, కొత్తూరు ప్రభాకరరావు, ఇమ్మనేని ప్రసాద్, దొడ్డా శ్రీనివాస్, పోలిశెట్టి శివకుమార్, నల్లజాల చంద్రరావు, గంగిశెట్టి జగదీష్, గుండు ఉమామహేశ్వరరావు, రతికంటి సత్యబాబు, రాజీవ్ రెడ్డి గోళ్ళ వినయ్ కుమార్, గాధంశెట్టి సతీష్, కాకర్ల జగన్, వెంకటేశ్వర దీక్షాదారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్ కి ఎంపికైన వర్దెబోయిన యశ్వంత్ యాదవ్

**పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

పెనుబల్లి మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వర్దెబోయిన యశ్వంత్ యాదవ్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించే తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్ కి ఖమ్మం జిల్లా జట్టు తరపున ఎపికయ్యాడు. వరంగల్ లో కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్ లో ఈ నెల 27, 28, 29 తేదీల లో ఆడబోతున్నట్లు వాళ్ళ తాత వర్దెబోయిన నాగేశ్వర రావు, గ్రామ సర్పంచ్ కొప్పుల రమాదేవి వెంకటేశ్వరరావు తెలిపారు.జిల్లా జట్టు కు ఎంపిక అవ్వటం పట్ల పాత కుప్పెనకుంట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మణుగూరు ఏరియా పీకే ఓసి 2 డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**- జెన్కోను రాష్ట్ర ప్రభుత్వమే ఉపసంహరింప చేయాలి**

**- ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్**

**మణుగూరు, ప్రభుతవార్త, డిసెంబర్ 26:**



మణుగూరు ఏరియా పీకే ఓసి 2 డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలని, ఈ వేలం పాల్గొన్నకుండా జెన్కోను రాష్ట్ర ప్రభుత్వమే ఉపసంహరింప చేయాలని ఏరియా బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ వై రామ్ గోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం సిపిఐ శత జయంతి సందర్భంగా పీవీ కాలనీ కేవీల్ మహేంద్ర భవన్ వద్ద జెండా ఆవిష్కరించి ప్రసంగిస్తూ మణుగూరు ఏరియా, సింగరేణి కాలరీస్ యొక్క భవిష్యత్తు అయిన పీకే ఓ సీ2 డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఈ బొగ్గు బ్లాక్ కు అదాని, ఏఎంఆర్, మెగా కృష్ణారెడ్డి, జెన్కో వంటి సంస్థలు వేలంలో పాల్గొని ఈ బొగ్గు బ్లాక్ ను దక్కించుకోవాలని ప్రయత్నించగా బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘం గా ఈ ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ప్రైవేటు వారికి బొగ్గు బ్లాక్ ఇవ్వకూడదని ఒకవేళ వారికి వస్తే సింగరేణి భవిష్యత్తు, మణుగూరు ఏరియా మనుగడ సాధ్యం కాదని ఏఐటీయూసీ వ్యతిరేకించడం జరిగిందని అన్నారు, సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలను బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘం గా ఒక పెద్దన్నగా ఈ బ్లాకు రక్షణ కొరకు పోరాట కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని అన్నారు, గోదావరిఖని, మణుగూరు, మరియు కార్పొరేట్ కొత్తగూడెంలో అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరి రాజ్ కుమార్ బ్లాకులు ప్రైవేటు వారికి ఇవ్వకూడదని ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని అన్నారు. మణుగూరు ఏరియా 1/70 యాక్టులో ఉండటం వలన ఈ యాక్ట్ ఉండగా ప్రైవేట్ వారికి బొగ్గు బ్లాక్ ఎలా కేటాయిస్తారని, ఒకవేళ బొగ్గుతీస్తే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు ఏఐటీయూసీ తో పాటు ఐ ఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్, టీ ఎన్ టీ యూసీ సంఘాలతో సమావేశాలు జరిపి సింగరేణి డైరెక్టర్ ని కలిసి బొగ్గు బ్లాక్ ను సింగరేణి కేటాయించేలా ఒత్తిడి చేయడం జరిగిందని అన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా టెండర్లు కొన్నటువంటి ప్రైవేటు సంస్థలు బిడ్లు వేయడానికి వెనుకంజ వేశాయని అన్నారు. ఈ పోరాట ఫలితంగా సింగరేణి కాలరీస్, తెలంగాణ జెన్కో రెండు సంస్థలు మాత్రమే బిడ్లు దాఖలు చేశాయని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సింగరేణి భవిష్యత్తు, మణుగూరు మనుగడ కోసం జెన్కో సంస్థను వేలంపాట నుండి తప్పించాలని కోరారు. ఈ మణుగూరు ఏరియా ఏర్పడి దాదాపు 50 సంవత్సరాలు పూర్తి కావస్తుందని సింగరేణి సంస్థ వలన అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం ఐటిసి, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్, మొదలగు పరిశ్రమలు ఈ ఏరియా కు వచ్చాయని, తద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్షల మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు, ఈ అభివృద్ధి లో బాధ్యతగల సిపిఐ పార్టీ మరియు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పాత్ర ప్రారంభం నుండి ఉందని అన్నారు. జనవరి రెండో వారంలో బొగ్గు బ్లాక్ వేలంపాట వేస్తారని అందులో సింగరేణి దక్కించుకుంటుందని తద్వారా సింగరేణి సంస్థకు, మణుగూరులో పనిచేసే సింగరేణి కార్మికులకు 30 సంవత్సరాలకు సరిపడా భవిష్యత్తు ఉంటుందని అన్నారు, రేపు టెండర్లలో బొగ్గు బ్లాక్ వచ్చినాక ఈ ఘనత మాదేనంటూ కొన్ని సంఘాలు కార్మికులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తాయని కావున కార్మికులు వారి మాటలను తిప్పి కొట్టాలని అన్నారు. అనుక్షణం కార్మికుల హక్కుల రక్షణ, సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకు పాటుపడి ఉండే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పోరాట పందాను గుర్తించి యూనియన్ చేసే కార్యక్రమాలను బలపరచాలని కోరారుఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రామ్ నరసయ్య, ఆఫీస్ బేరర్స్ గోలి గంగాధర్ రావు, బి సురేందర్రావు, ఏ సురేందర్, లోకేశ్వరరావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, పిట్ సెక్రటరీలు ఎస్ కుమారస్వామి, సాయి ప్రకాష్ చారి, ఈసం శ్రీనివాస్, సీనియర్ క తెన్నేటి నారాయణ,ఇమాముద్దీన్, రమణ, సిపిఐ పార్టీ మరియు యూనియన్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాదయాత్రతో షిరిడి సాయి మహారాష్ట్రకు భక్తులు

**పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**



షిరిడి సాయి భక్తులు షిరిడికి పాదయాత్ర చేపట్టారు. ఏపీ రాష్ట్రం ఏలూరు జిల్లా పెదవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్ చెందిన సుమారు 50 మందికి పైగా షిరిడి సాయిబాబా భక్తులు పాదయాత్రతో షిరిడి సాయినాథ్ సన్నిధికి బయలుదేరారు. సాయి పల్లకి మోస్తూ ఈనెల 20వ తేదీ లక్ష్మీపురం గార్డెన్ నుండి 1050 కిలోమీటర్లు 45 రోజులు పాదయాత్రతో బయలుదేరి శుక్రవారం పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల సాయి భక్తులు వారికి స్వాగతం వారితోపాటు గ్రామ శివారు వరకి పాదయాత్ర చేపట్టి వీడ్కోలు పలికారు.

## విద్యార్థులకు జై భీమ్ ట్రస్ట్ పుస్తకాలు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:**

తెలంగాణ గురుకులాల్లో ప్రవేశ పరీక్షలకు సిద్ధం అవుతున్న పగిడేరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి నగర్ విష్డమ్ స్టడీ సెంటర్ లో అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు బూర్గుల కరుణాకర్ భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరుపున పగిడేరు శాంతి నగర్ లో విష్డమ్ స్టడీ సెంటర్ ను ప్రారంభించి నర్సరీ నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేసి గురుకులం, నవోదయ, సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ గైడెన్స్ (కోచింగ్) ఇస్తున్నట్లు తెలిపారు ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని త్వరలోనే భద్రాద్రి జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రారంభిచనున్నట్లు తెలిపారు.గ్రామం లో పుట్టి, పెరిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన గ్రామ పౌరులను సంప్రదించి గో బ్యాక్ టూ విలేజ్ పే బ్యాక్ టూ సొసైటీ అనే కాన్సెప్ట్ తో విద్యావంతుల టైమ్, టాలెంట్, ట్రెజర్ ను సేకరించి ఏ గ్రామానికి ఆ గ్రామంలో ఉచిత ట్యూషన్స్ నడపనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందజేసిన గురుకులం ఎంట్రన్స్ బుక్స్ వేర్పుల వెంకటేశ్వర్లు సైంటిస్ట్ సహాయంతో ఇచ్చిన ట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో గైడ్ టీచర్ గులగట్టు రోజా, గ్రామస్తులు బూర్గుల కమలమ్మ, గులగట్టు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

## ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

ఈనెల 27వ తేదీన నేలకొండపల్లి మండలంలో పర్యటించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, గృహానిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల పర్యటనను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం అనంతనగర్ విద్యుత్ సబేస్టేషన్ వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులతో ఏర్పాట్లు గురించి ఆయన చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ సాయంత్రం 4 గంటలకు అనంతనగర్ లో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబేస్టేషన్ ను మంత్రులు ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం కళ్యాణలక్ష్మి ‌ ్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత, గంటలు 445 నిమిషాలకు అజయ్ తండా గ్రామ పంచాయతీ నూతన కార్యాలయం భవనంను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. అనంతరం గంటలు 515 నిమిషాలకు మోటాపురం గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఇద్దరు మంత్రులు పాల్గొనే ఈ పర్యటనను కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, మేకల ఆర్జున్, కొమ్మినేని విజయ్ బాబు, ఆనం వెంకటరెడ్డి, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చర్చి అభివృద్ధికి రూ.1.లక్ష విరాళం

*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

అమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చర్చి అభివృద్ధి కోసం ఆ గ్రామ



సర్పంచ్ పొట్ట లక్ష్మి ‌ ్మ చంద్రశేఖర్ రూ.1 లక్ష ఆర్థిక సహాయంను శుక్రవారం చర్చి నిర్వాహకురాలు వందనకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా చర్చి లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రైస్తవ భక్తులకు, క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, క్రైస్తవు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతనిదులతో అభివృద్ధి పనులు ప్రారంభం.!


**బచ్చోడులో ఇచ్చిన మాటకు కట్టుబడి 7,9 వార్డులలో అభివృద్ధి.!**

**పదవులు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ప్రధానం.!**

**బిఆర్ఎస్ నాయకులు బచ్చోడు ఏడవ వార్డు మెంబర్లు గుజ్జ రామకృష్ణ,సందు రాజు**

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 26(ప్రభాత వార్త)*

బచ్చోడు గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గుజ్జ రామకృష్ణ,సందు రాజు 7,9 వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టారు. బచ్చోడు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున 7వ వార్డులో గుజ్జ రామకృష్ణ, 9వ వార్డులో సందు రాజు పోటీ చేసి బారి మెజార్టీతో విజయం సాధించగా, తమ వార్డులో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ వార్డులను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటంతో గెలుపొందిన వెంటనే 7,9 వార్డులలో గ్రావెల్ తో గుంటలను పూడ్చి వార్డుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో వార్డులో ఉన్న ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ,రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు 7,9 వార్డుల ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.వార్డుల అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీని కైవసం చేసుకొని గ్రామ అభివృద్ధి కూడా పాటుపడతామని ఆశాభ వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధపరుల వల్ల గ్రామపంచాయతీ స్వల్ప ఓట్ల తో పరాజయం చెందామని ఆయన బచ్చోడు ప్రజలు ఎంతో చైతన్యంతో ఆలోచించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ ఓట్లను వినియోగించుకున్నారని స్వల్ప మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిని కోల్పోయామని ఆయన అన్నారు. ఏదైతేనే బచ్చోడులో దొరల తొత్తులకు తగిన బుద్ధి చెప్పామని ఆయన వివరించారు.



# పొన్నెకల్లు సర్పంచ్ భూమిక, ఉప సర్పంచ్ వసంతరావును సన్మానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, గోపాల్ రెడ్డి

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు పంచా యతీ నూతన సర్పంచ్ గుగులోత్ భూమి క,ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనక య్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శుక్రవా రం ఘనంగా సన్మానించారు.నూతనంగావారు ఎన్నిక కావడంతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఐదు సంవత్సరా లు ప్రజలతో మమేకమై పొన్నెకల్ గ్రామా న్ని అభివృద్ధి చేసుకోవాలని,ఆదర్శవం తమైన గ్రామముగా రూపొందించుకో వాలని ఈ సందర్భంగా ఆకా ంక్షి ంచారు. ఈ కార్య క్రమం లో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,గ్రా మ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్,గుగు లోతు వీరన్న పాల్గొన్నారు.






# శంభులింగేశ్వర స్వామిని దర్శించుకున్న సర్పంచ్ వెంకటలక్ష్మి

*నేలకొండపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు లోని శ్రీ స్వయంభు శంభు



లింగేశ్వరస్వామిని శుక్రవారం నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ‌ ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనానంతరం సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ‌ ్మకి అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ప్రసాదాలు అందజేశారు. స్వామి వారికి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ‌ ్మ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉదయ్, కాసాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ చట్ట సవరణ తక్షణమే చేయాలి

## అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ డిమాండ్

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

దేవాదాయ శాఖ చట్ట సవరణ తక్షణమే చేయాలని అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం లో జరిగిన లో అర్చక ఉద్యోగుల జేఏసీ జిల్లా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర విభజన తర్వాత పదో షెడ్యూల్ పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖ చట్ట సవరణ చేశారని కానీ తెలంగాణ దేవదాయ శాఖ చట్ట సవరణ చేసి అర్చక ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు 30!! కాంట్రిబ్యూషన్ తో 57 7 జీవో పరంగా ఏ విధంగా 121 జీవోను ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. 121 జీ ఓ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఫిబ్రవరి మాసంలో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిని ఆహ్వానించి ఈ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన వివరించారు. తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు. అధికారులకు ఒక రకంగా అర్చక ఉద్యోగులకు మరోరకంగా వేతనాలు అందిస్తున్నారని, అసమాన తలను తొలగించాలని దేవాదాయ శాఖ మొత్తం ఉద్యోగులకు ఒకే శాఖ ఒకే వేతనం చెల్లించాలని కోరారు. ధూప దీప నైవేద్యం అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించే పథకాన్ని తొలగించి 1999 పి ఆర్ సి ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సభకు ఖమ్మం జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు దాములూరి వీరభద్ర శర్మ అధ్యక్షత వహించగా అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివి రమేష్ శర్మ, తోటకూర వెంకటేశ్వర్లు శ్రీనివాస శర్మ వివిధ దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు




# పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

## రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

గొర్రెలు, మేకల పెంపంకదారులు ఆర్థిక స్వాలంభన సాధించాలని రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. శుక్రవారం రాయగూడెం గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయిన వేణు మాట్లాడుతూ పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం పెంపకందారులకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతీ రైతు గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, కాళంగి వెంకన్న, బైరు లక్ష్మి ‌ ్మనారాయణ, బోయిన రామనాధం, వీరబాబు, కోసూరి రాజాబాబు, తిరపయ్య, వెంకటనారాయణ, గిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మరో వందేళ్లయినా... ప్రజాక్షేత్రంలోనే సిపిఐ

### శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ

### జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా




**కొత్తగూడెం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మరో వందేళ్లయినా... ప్రజాక్షేత్రంలోనే సిపిఐ ఉంటుందని, ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్ల కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళ పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హామీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం పాషా మాట్లాడుతూ... 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోధ్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షి ప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థాపనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వన్నె పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీ మపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

### పోలీస్ సిబ్బందిని అభినందించిన డీఎస్పీ

### వార్షిక తనిఖీల్లో పాల్గొన్న సీఐ శ్రీలక్ష్మీ

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నతాధికారి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం సందర్శించారు. తనిఖీలో డిఎస్పి వెంట జూలురుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) శ్రీ లక్ష్మీ మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో జరిగిన నేరాలు. వివరాలతో కూడిన రికార్డులను డిఎస్పి తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. రాబోయే నూతన సంవత్సరం. సంక్రాంతి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన శాంతి భద్రతలుపై వివరణాత్మక సూచనలు ఇచ్చారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లుకు ఇబ్బందులు తలెత్తకుండా... పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ నిర్వర్తించి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు విజయసింహారెడ్డి, రవి, ఏఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది దమోదార్, జాన్ పాషా, సురేష్, కృష్ణారావు పలువురు ఉన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు...

### ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకము

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మ వారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలి

### రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి జరగాలి

### త్వరితగతిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేయాలి..

### కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్లు



**రుద్రంపూర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్లు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని, వికే కోల్ మైన్స్ లను సంబంధిత అధికారులు, విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు పర్యటించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వారు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వారు పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్ తో మైన్ బొగ్గు ఉత్పత్తి రవాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి బొగ్గు ఉత్పత్తి చేయు అండర్ గ్రౌండ్ లో దిగి పనులను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తిని రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఏజెంట్ మేనేజర్లకు ఆదేశించారు. అనంతరం వారు వీకే కోల్ మెన్స్ కు వెళ్ళి వ్యూ పాయింట్ నుండి ఓబీ ( మట్టి తొలగింపు) పనులను వీక్షించి త్వరితగతిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తిని చేయాలని సంబంధిత అధికారులకు వారు ఆదేశించారు. అనంతరం వారు జిఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించుటకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మెరుగైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేయుటకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు. అలాగే రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాంప్రసాద్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.